

## రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 39

సహర్

ఉ॥ 04 : 53

## నేడు కేసిఆర్ నల్గొండ, సూర్యాపేట జిల్లాలో పర్యటన



ప్రభాతవార్త, సూర్యాపేట : మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్‌రావు నేడు సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో పర్యటించనున్నారు. నీరు అందక ఎండిపోతున్న పొలాలను ఆయన పరిశీలించనున్నారు. బాధిత రైతులతో సమావేశమవుతారు.

2లో...


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 31, మార్చి 2024 16 పేజీలు






## ఉపాధి పనులే దిక్కు

- వర్షాలు లేక ఎండుతున్న పంటలు
- కరువు ప్రభావంతో తగ్గిన వ్యవసాయ పనులు
- మండుటెండల్లో మగ్గుతున్న కూలీలు
- నీళ్ళు, నీడ, మెడికల్ కిట్లు కరవు
- వేసవి అలవెన్స్ తీసివేసిన కేంద్రం

నల్లగొండ అర్బన్,ప్రభాతవార్త : వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జలాశయాలలో నీటి లభ్యత తగ్గడం, భూగర్భ జలాలు అడుగంటడం వలన వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. యాసంగి పంట సాగు తగ్గడమే కాకుండా నీటి ఎద్దడి వల్ల వేసిని పైర్లు ఎండిపోయాయి. దాంతో గ్రామీణ పేదలకు వ్యవసాయ పనులు లేకుండా పోయాయి. వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పనుల వైపు మొగ్గుతూ మండుటెండల్లో మగ్గుతూ పనిచేస్తున్నారు. కరువు వల్ల ఈజీఎస్ పనులకు కూలీల సంఖ్య పెరుగుతోంది. కూలీలకు కనీసం నీడ, నీళ్ళు, ప్రథమ చికిత్స కోసం మెడికల్ కిట్లు కూడా లేవు. వేసవిలో కూలీలకు 40 శాతం అధికంగా ఇచ్చే వేసవి అలవెన్స్‌ను కేంద్రం రద్దు చేసింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉపాధి కూలీ రేటు రూ. 300గా ప్రకటించింది. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం సవితి తల్లి ప్రేమను ప్రదర్శించింది.

2వ పేజీలో...



## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం



- కార్యకర్తల రక్తం, చెమట, త్యాగాలతో తెలంగాణలో అధికారం : ఉత్తమ్
- కెసిఆర్ చేసిన మోసాలు,పాపాలతో రాష్ట్రంలో కరువు : కోమటిరెడ్డి
- రఘువీర్‌రెడ్డి గెలుపు దేశంలోనే చరిత్ర సృష్టిస్తుంది : తుమ్మల





హుజుర్‌నగర్ మార్చి 30 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని ఇక్కడ పార్టీ పటిష్టతకు కార్యకర్తలే కారణమని ఏఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జీ దీపా దాస్ మున్షి పేర్కొన్నారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని సూర్యాపేట జిల్లా హుజుర్‌నగర్ నియోజకవర్గంలోని మట్టపల్లి లో శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె ప్రసంగించారు. పదేళ్ల కార్యకర్తల కష్టమే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. దేశంలో 10 ఏండ్ల మోడి, రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో ప్రజలను అన్ని విధాల మోసం చేశారన్నారు.



## మండుతున్న ఎండలు

- మరింత పెరగనున్న ఉష్ణోగ్రతలు
- ఇప్పటికే 45 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు
- తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు
- ఏసీలు, కూలర్లకు పెరిగిన డిమాండ్

ప్రభాతవార్త, సూర్యాపేట : ఎండలు మండుతున్నాయి...! జనం, మండుతున్న ఎండలకు బెంబేలెత్తుతున్నారు. మార్చిలోనే 40 డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రతలు చేరాయి. రానున్న రెండు మాసాలను దృష్టిలో పెట్టుకుని ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశాలు లేకపోలేదు. రానున్న రోజులను తలుచుకుని జనం ఆందోళన చెందుతున్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతూ పోతుంటే జన జీవనం హస్తవ్యస్తంగా తయారు కానుంది. కొంతమంది జనం ఇండ్లకే పరిమితం కాగా .. ఉద్యోగులు, ఉపాధ్యాయులు కార్యాలయాలకు, పాఠశాలలకు పరిమితం అవుతున్నారు. ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రత పెరుగుతుండడంతో మధ్యాహ్నానికి నిప్పుల కొలిమిని తలపిస్తుంది. ఎల్ నినో ప్రభావం జూన్ వరకు ఉంటుందని, ఏప్రిల్, మే మాసాల్లో కూడా ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటతాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఉపాధి పనులే దిక్కు

మొదటి పేజీ తరువాయి

ప్రతి ఇంటికి ఏడాదిలో కనీసం వంద రోజుల ఉపాధి హామీ వేతనం అందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో జీవనోపాధి భద్రతను పెంపొందించడం లక్ష్యంగా తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ వచ్చింది. వ్యవసాయ పనులే లేని పరిస్థితులలో ఈజీఎస్ పనులే ఆధారంగా మారుతున్నాయి. జిల్లాలో 2023-2024 సంవత్సరంకు సాధారణ వర్షపాతం 705.4 మి.మీ ఉండగా 2024 ఫిబ్రవరి నాటికి 530.4 మి.మీ వర్షపాతం నమోదయింది ఇది గత ఏడాది కంటే 19.3 శాతం తక్కువ వాతావరణ పరిస్థితులు అనుకూలించక ఆశించిన రీతిలో పంటలు లేవు. దాంతో జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కూలీలకు పనులు లేకపోయేసరికి ఉపాధి పనులకు వెళుతున్నారు. జిల్లాలో 1,63,136 కుటుంబాలకు చెందిన 2,68,703 కూలీలకు ఉపాధి కల్పించారు 63,20,818 పని దినాలు కూలీలకు ఉపాధి కల్పించారు. కూలీలకు రూ. 99.46 కోట్లు చెల్లించారు. ఉపాధి పనులకు గతం కంటే 20 శాతం మంది కూలీలు అదనంగా వెళ్తున్నారు.

### కరువు వల్ల దెబ్బతిన్న వ్యవసాయ పనులు...

కరవు ఛాయలు నెలకొన్న జిల్లాలో నల్లగొండ జిల్లా కూడా ఉంది. జిల్లాకు ప్రధానమైన జలాశయాలైన ఎస్ఎల్‌బిసి, ఎమ్మార్పీ ప్రాజెక్టులో నీటి లభ్యత తగ్గడం వల్ల యాసంగి సీజన్లో జిల్లాలో రెండు లక్షలకు పైగా ఎకరాలలో సాగు విస్తీర్ణం తగ్గింది. నీటి ఎద్దడి వల్ల వరి, ఇతర మెట్టపైర్లు ఎండిపోయాయి. అకాల వర్షాల వల్ల కూడా పంటలు దెబ్బతిన్నాయి. జిల్లా వ్యాప్తంగా పండించే వారితో పాటు వేరుశనగ, పెసరు, మినుములు, జొన్న, పంటలు దెబ్బ తినడం వల్ల కూలీలకు పనులు దొరకట్లేదు. గతేడాది ఫిబ్రవరిలో జిల్లాలో 9.50 మీటర్ల లోతులో భూగర్భజలాలు ఉండగా ప్రస్తుత ఫిబ్రవరి చివరి నాటికి 13 మీటర్లకు పడిపోయింది. గత ఏడాది కంటే నీటిమట్టం రెండు మీటర్ల వరకు పడిపోవడంతో కరువు నెలకొన్నది. కూలీలు, సన్న కారు రైతులు ఉపాధి పనులు కల్పించాలని కోరుతున్నారు.

### గిట్టని కూలీ...పెరగని పని దినాలు...

ఉపాధి హామీ పథకంలో రోజంతా కష్టపడి పనిచేసిన కూలి గిట్టట్లేదు. కనీసం పని దినాలు పెంచే పరిస్థితి లేదు. జిల్లాలో ప్రస్తుతం ఉపాధి హామీ పనుల కింద కూలీల సంఖ్య పెరుగుతుంది. జిల్లాలో పనిచేస్తున్న కూలికి రోజుకు కూలి రూ. 180 చొప్పున చెల్లిస్తున్నారు. ఈజీఎస్ చట్టం ప్రకారం పెంచిన రోజువారి కూలీ రూ. 271 ఇవ్వాలి. కొలతల పేరిట కూలీల చేసిన పనిని లెక్కించి కోతలు పెట్టి సగటు రూ. 180 నుంచి ఇవ్వట్లేదు. గట్టిపడిన మట్టిని తవ్వే పనులు కష్టంగా మారాయని కూలీలు ఆవేదన చెందుతున్నారు.

### వేసవి అలవెన్స్ రద్దు చేసిన కేంద్రం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు ఎండాకాలంలో అదనపు అలవెన్స్ చెల్లించాలి. ఎండల తీవ్రతను బట్టి మార్చి, ఏప్రిల్, మే నెలలో 30 నుంచి 40 శాతం వేసవి అలవెన్స్ చెల్లించాలి అది కూలీలకు కాస్త ఉపశమనంగా ఉండేది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఈజీఎస్ ఇచ్చే వేసవి అలవెన్స్‌ను రద్దు చేసింది. ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తుంటే ఇచ్చే వేసవి అలవెన్స్‌ను కూడా కేంద్రం రద్దు చేయడం ఏమిటని కూలీలు ప్రశ్నిస్తున్నారు.

### మండుటెండల్లో మగ్గుతున్నాం...ఖమ్మంపాటి శంకరయ్య, ఉపాధి కూలీ పలిపలుపుల గ్రామం

మండుటెండల్లో మగ్గుతున్నా మట్టి తవ్వకం పని కష్టంగా ఉంది. గుణకం పట్టి పని చేస్తుంటే చేతులు బుగ్గలు వచ్చి అల్లాడుతున్నాం. మేమెంత పనిచేసిన కొలతలంటూ రోజు కూలి రూ. 180కి మించి రావడం లేదు. ఈ కష్టానికి రూ. 600 కూలీ ఇవ్వాలి. ఎండాకాలంలో అదనంగా 35 శాతం అలవెన్స్ ఇచ్చేది దాన్ని బంద్ చేసింన్రు. ఎండకు మాడిపోతున్నాం కనీసం నీడ, త్రాగే నీరు పెట్టట్లేదు, దెబ్బల తగిలిన వడదెబ్బకు గురైన చికత్స కోసం మందులు ఇచ్చేది అవీ ఇవ్వటం లేదు.

### రూ. 600 వేతనం ఇవ్వాలి...వ్యవసాయ కార్మిక సంఘం

జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లుగురి నరసింహ ఉపాధి కూలీలకు రూ. 600 వేతనం ఇవ్వాలి. 100 రోజుల పని కనిపించాలి. నీళ్ళు నీడతో పాటు మెడికల్ కిట్లను పని ప్రదేశాలలో ఉంచాలి. వ్యవసాయ పనులు లేక కూలీల సంఖ్య పెరిగింది. సరిపడా పని తినాలి కల్పించాలి. వారం వారం కూలీలకు వేతన బిల్లులు చెల్లించాలి. జియో ట్యాగింగ్ పద్ధతి తీసివేయాలి.

# నేడు కేసిఆర్ నల్గొండ, సూర్యాపేట జిల్లాలో పర్యటన

మొదటి పేజీ తరువాయి

రైతుల సమస్యలను తెలుసుకోనున్నారు. పలువురు కీలక నేతలు పార్టీని వీడుతున్న నేపథ్యంలో కేసిఆర్ పర్యటనకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. నేడు ఉదయం 11.30 గంటలకు తుంగతుర్తి, అర్వపల్లి మండలాల్లోని ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడనున్నారు. మధ్యాహ్న 1 గంటకు సూర్యాపేట మండలంలో పర్యటించనున్నారు. ఒకటిన్నరకు సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో భోజనం అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు విలేకర్ల సమావేశంలో మాట్లాడతారు. సాయంత్రం 4.30 నిమిషాలకు నల్గొండ జిల్లా నిర్మలూరు మండలంలో పర్యటించనున్నారు. ఎండిపోయిన వరిపొలాలను ఆయన పరిశీలించనున్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా యాసంగి సీజన్‌లో సాగు చేసిన వరి పైర్లు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయిన సంగతి తెలిసిందే. ధాన్యం దిగుబడి కూడా తగ్గింది. ఎండిపోయిన వరిపైర్లను పరిశీలించిన అనంతరం రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నారు.

# మండుతున్న ఎండలు

మొదటి పేజీ తరువాయి

గమనిస్తున్న ప్రజలు పరిస్థితి ఏంటా అని ఆందోళన చెందుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఏప్రిల్ మొదటి వారం నుంచి ఎండలు మరింత పెరుగుతాయని వాతావరణ శాఖ అంచనా వేస్తుంది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగానే ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. ఇప్పటి నుంచే పైన జాగ్రత్తలు తీసుకోవాలని లేనిపక్షంలో వడ దెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని, అనారోగ్యానికి పాలవుతారని వైద్యాధికారులు పేర్కొంటున్నారు. ఈ సారి వేసవిలో భానుడి భగభగలు తప్పవంటున్నారు. ఆసియా ఖండంలోని దేశాల్లో తీవ్ర వర్షాభావం, అధిక వేడికి కారణమయ్యే ఎల్‌నినో పరిస్థితులు జూన్ వరకు ఉండవచ్చునని వాతావరణ శాఖ పేర్కొంటుంది. ఈ సారి వడగాలులు తీవ్రంగా ఉంటాయని అంటున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే వడగాల్పులు తీవ్రరూపం దాల్చనున్నట్లు స్పష్టం అవుతుంది. ఏప్రిల్, మే నెలల్లో భానుడు భగభకు ఇబ్బందులు ఎదుర్కొక తప్పదు. నల్లగొండ, సూర్యాపేట ,యాదాద్రి సైతం 45 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. గత సంవత్సరం మార్చి నెలలో నమోదైన ఉష్ణోత్రలను ఈ సంవత్సరంలో మార్చిలో నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే రెండు, మూడు డిగ్రిలు అదనంగా నమోదు అవుతున్నాయి. తీవ్రమైన ఉక్కపోతతో జనం అల్లాడి పోతున్నారు. వాతావరణంలో తేమ శాతం కూడా తగ్గుతోంది. అత్యవసరం అయితే తప్పా మధ్యాహ్న సమయంలో బయట తిరగవద్దని, అధికంగా నీరు త్రాగాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. డిహైడ్రేషన్ తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు. ఏసీ, కూలర్‌లకు డిమాండ్ పెరిగే గృహ విద్యుత్ వినియోగం పెరుగుతోంది. మూలన ఉన్న కూలర్‌లను కొనుగోలు చేసుకుని చల్ల ధణానికి సేదతీస్తుకుంటున్నారు. వేల రూపాయలు వెచ్చించి కూలర్‌లు, ఏసీలను కొనుగోలు చేసుకునేందుకు వెనకాడడం లేదు. పుచ్చకాయలకు డిమాండ్ పెరిగింది. ఎండవేడిమికి విపరీతంగా దాహం వేస్తుండడంతో శీతలపానియాలను సేవిస్తున్నారు. చల్లటి నీటికి ప్రాధాన్యత ఇస్తున్నారు రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండంతో గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఏర్పడుతుంది. వర్షాలు ముఖం చాటేయడంతో చెరువులు, బావులు, భూగర్భ నీటిమట్టం అడుగంటి త్రాగునీటి సమస్య పరిష్కారానికై నీటి ఎద్దడి నివారణపై ప్రత్యేక దృష్టి సారించింది. రోజు వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ప్రభుత్వం నీటి ఎద్దడి నివారణకు నిధులు కూడా మంజూరు చేసింది. కలెక్టర్ల వద్ద ఉన్న ప్రత్యేక నిధి నుంచి నిధులను వినియోగించుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అవసరం అయితే ట్యాంకర్ల ద్వారా సొంత ఇంటింటి నీటి సరఫరా చేయాలని ఆదేశించింది. ఎప్పటికప్పుడు నీటి సమస్యపై సమీక్షలు నిర్వహించి నివారణ చర్యలను చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించడంతో గ్రామణ, పట్టణాల్లో ప్రాంతాల్లో నీటి సమస్య నివారణకు ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించింది. నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి ప్రతి నియోజకవర్గంలో రూ.కోటి మంచినీటి ఎద్దడి నివారణకు వెచ్చించాలని ప్రభుత్వం ఆదేశించడంతో నివారణ చర్యలు చేపట్టారు. అవసరం అయితే అద్దె బోర్లను కొనుగోలు చేసుకుని మంచినీటి సమస్యను తీర్చాలని సూచించారు. తీవ్రమవుతున్న ఎండలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది.

## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం - దీప్ దాస్ మున్షీ



మొదటి పేజీ తరువాయి

దేశంలో పేదలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీయేనని, పేద ప్రజలకు అండగా నిలబడేందుకే రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జోడో యాత్రను చేపట్టారని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు అందరు చేయిచేయి కలిపి కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యకర్తల రక్తం, చెమట, త్యాగాలతోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కెసిఆర్ చేసిన మోసాలు, పాపాలతోనే రాష్ట్రంలో కరువు వచ్చిందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపు దేశంలోనే చరిత్ర సృష్టిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మేడట హెలి కాప్టర్‌లో ముగ్గురు మంత్రులు, దీప్ దాస్ మున్షితో కలిసి మట్టపల్లికి చేరుకున్నారు. సభకు ముందు మట్టపల్లి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సభాస్థలికి 1.40 నిమిషాలకు చేరుకున్నారు. సుమారు రెండు గంటలు ఆలస్యమైనప్పటికి 7 నియోజకవర్గాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు ఓపికతో తమ ప్రియతమ నాయకులకోసం ఎదురుచూశారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మీడియా, వివిపిలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు. దూర ప్రాంతం నుంచి వచ్చిన కార్యకర్తలకు సైతం ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ అందరికి అనేక వసతి గృహాలలో భోజన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. సభలో మంత్రులు, మాజి మంత్రులు, శాసనసభ్యులు ప్రసంగించారు. కేంద్రంలోని మోడి పాలనపై, రాష్ట్రంలోని కెసిఆర్ పాలనపై నిప్పులు చెరిగారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో బిఆర్ఎస్ మనుగడ ఉండదని నాయకులు పేర్కొన్నారు. అసాంతం పార్టీ నాయకులు, కార్యకర్తలలో ఉత్సాహం నింపేవిధంగా చేసిన ప్రసంగాలు కార్యకర్తల్లో జోష్ నింపాయి. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతు అభ్యర్తి మెజార్టీ విషయంలో హుజూర్‌నగర్, నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎవరికి ఎక్కువ మెజార్టీ వస్తుందో చూస్తామన్నారు. మెజార్టీ విషయంలో తనకు ఉత్తమ్‌కే పోటి అని చెప్పటంతో వేదిక మీద ఉన్న మంత్రులందరు నవ్వుకోగా, కార్యకర్తల నుంచి పెద్ద ఎత్తున కేరింతలు చప్పట్లు వచ్చాయి. సభా ప్రాంగణంలో మండుటెండకు ఇబ్బంది పడకుండా అందరికి ఎప్పటికప్పుడు తాగునీటిని వలంటీర్ల సహాయంతో అందించారు. మొత్తానికి పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి మొట్టమొదటి సన్నాహక సమావేశం సక్సెస్ కావటంతో కాంగ్రెస్ పార్టీ నాయకల్లో, కార్తకర్తల్లో కొత్త జోష్ నింపిందనే విధంగా సభ సాగింది.







# భువనగిరి కోటపై ఎర్రజెండా ఎగరవేయాలి : ఎండి.జహాంగీర్

బీబీనగర్, మార్చి 30 ప్రభాతవార్త




భువనగిరి కోటపై ఎర్రజెండా ఎగురవేయాలని సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహాంగీర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజవకర్గం నుంచి సిపిఎం పోటీ చేస్తున్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అదే విధంగా మూసీ కాలుష్యం నివారణకై మూసీ ఆయకట్టు రైతులకు గోదావరి జలాలను త్రాగునీరు, సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. భువనగిరి జిల్లాలో జరుగుతున్న బస్వాపురం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలన్నారు. వారు నష్టపోయిన అన్నింటిని మూడు వంతుల పరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. భువనగిరి జిల్లా కేంద్రానికి అతి చేరువలో ఉన్న ఎయిమ్స్ లో పూర్తి స్థాయి వైద్యం ఎప్పుడు అందుతుందని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా ఎయిమ్స్ లో పూర్తి స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకొస్తే యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు మరోక ఐదు జిల్లాల ప్రజలు వైద్య సేవలు పొందుతారన్నారు. రోజు రోజుకు రోగుల సంఖ్య పెరుగుతున్న ఎయిమ్స్ లో ఓపి కౌంటర్లు మాత్రం నామ మాత్రంగా ఉన్నాయని, రోజుకు 1500 మందికి పైగా రోగులు ఎయిమ్స్ కు వస్తుంటారు. కేవలం 6 కౌంటర్లు మాత్రమే ఉండడం వల్ల రద్దీ పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందన్నారు. వాటికి సరిపడా సిబ్బందిని కూడా పెంచాలని, సిబ్బందితో పాటు కంప్యూటర్లు ఇవ్వాలన్నారు. ఎయిమ్స్ లో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు పేరున జరుగుతున్న ఉద్యోగ భర్తీపై విచారణ జరిపించాలన్నారు. ఎయిమ్స్ కోసం నిర్మిస్తున్న నూతన భవనాలను త్వరగా పూర్తి చేయాలని, ముఖ్యంగా అవుట్ పేషెంట్ రోగులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నపూర్ణ క్యాంటిన్ ద్వారా ఉచిత భోజనం అందించాలని కోరారు. అదే విధంగా జిల్లాలో ఎయిమ్స్ సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి గ్రామీణ స్థాయి వరకు వైద్య సేవలు అందించా లన్నారు. ఎయిమ్స్ లో 41 డిపార్ట్మెంట్లు ఉంటే కేవలం 30 మాత్రమే పని చేయడం ప్రజలకు న్యాయమైన వైద్యం అందించడం లేదని అర్థమౌతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, గడ్డం వెంకటేశం, గాడి శ్రీనివాస్, బండారి శ్రీరాములు, ఎస్డి.ఉమర్ తదితరులున్నారు.

# ఎన్హెచ్టీఎస్‌లో సర్వే అన్‌లైన్ చేసి పిల్లలను కరెక్టుగా బరువులు తీయాలి

## ః సీడీపీవో

హాలియా, ప్రభాతవార్త. మార్చి 30ః



అంగన్‌వాడీ టీచర్లు ఎన్‌హెచ్‌టీఎస్‌లో సర్వే అన్‌లైన్ చేసి పిల్లలను

కరెక్టుగా బరువులు , ఎత్తులు తీసి ఎంట్రి చేసి, ఇచ్చిన గడువు లోపు పూర్తి చేయాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. శనివారం హాలియాలో అనుముల ప్రాజెక్టు పరిధిలోని అన్ని మండలాల అంగన్‌వాడీ టీచర్లకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా బేటీ బచావో, బేటీ పడావో , పోషణ అభియాన్ సంబంధించిన కార్యక్రమాలు గురించి బాల్య వివాహాలు ఈసీజన్‌లో ఎక్కువగా జరుగుతాయని అందరు గ్రామాలలో 18 సంవత్సరాల లోపు అమ్మాయిలను అబ్జర్వ్ చేయాలని ఎవరికైనా బాల్య వివాహం జరిపిస్తున్నారని తెలిస్తే పైఅధికారులకు తెలియజేయాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున పిల్లలకు మజ్జిక, కొబ్బరి నీరు, మంచినీరు ఎక్కువగా తాగించాలని, పిల్లలను ఎండలో తిరగనివ్వకుండా ఇంట్లోనే ఉంచాలని తల్లులకు తెలియజేశారు. అనంతరం ఎన్‌హెచ్‌టీఎస్ అప్లికేషన్ గురించి పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, నాగమణి,యాదమ్మ, ఐసీపీఎస్ అధికారి రమణి, అంగన్‌వాడీ టీచర్లు, కార్యాలయ సిబ్బంది సైదులు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎస్సెస్సీ వార్షిక పరీక్షలు

చౌటుప్పల్, మార్చి 30 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 18వ తేదీన ప్రారంభమైన వార్షిక పరీక్షలు ఎలాంటి అవకతవకలకు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి. చౌటుప్పల్ మండలంలో మొత్తం ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. చౌటుప్పల్ జెడ్పీ ఉన్నత పాఠశాల, మల్లికార్జున ఉన్నత పాఠశాల, అన్నా మెమోరియల్ స్కూల్, సాన్‌జాన్ ఉన్నత పాఠశాల, క్రిష్ణవేణి ఉన్నత పాఠశాల సెంటర్లను ఏర్పాటు చేశారు. శనివారం నిర్వహించిన సోషల్ పరీక్షకు మండలంలో మొత్తం 1260 మందికి గాను



1257 మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజర్ అయినట్లు ఇంచార్జీ ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి తెలిపారు. కాగా వార్షిక పరీక్షలు ముగిసిన తర్వాత విద్యార్థినీ, విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య కేరింతలు కొట్టుకుంటూ బాయ్.. బాయ్ అంటూ ఒకరికొక్కరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఇంటి దారి పట్టారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్ తిరిగి అందజేత

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 30 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్ పోయిందని గత నెల రోజుల క్రితం కొర్ర లచ్చు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ జగన్ సిఇఐఆర్ అప్లికేషన్ ద్వారా పోగొట్టుకున్న మోబైల్‌ను కనిపెట్టి బాదితుడికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ జగన్ మాట్లాడుతూ ఎవ్వరైనా సెల్‌ఫోన్ పోతే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.




# బిజెపి మండల కార్యవర్గం విస్తరణ

బీబీనగర్, మార్చి 30 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్ అధ్యక్షతన శనివారం మండల సమావేశం నిర్వహించి కార్యవర్గంను విస్తరించినట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా కాసుల శ్రీకాంత్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా ఇటుకపల్లి నరేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షునిగా గాదె లింగారెడ్డి, కార్యవర్గ సభ్యులను నియమించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి, కడెం పాండురంగం, కాసుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# 1వ తేదీన అనుముల మండల సర్వసభ్య సమావేశం

హాలియా, ప్రభాతవార్త. మార్చి 30ః

ఏప్రిల్ 1వ తేదీ సోమవారం అనుముల మండల సర్వసభ్య సమావేశాన్ని అనుముల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీవో శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎలక్షన్స్ 2024 ఎన్నికలకోడ్ ఉన్నందున ఎలాంటి చర్చాంనీయాంశాలు తీర్మాణ్యాలు ఉండవన్నారు. సమావేశానికి గౌరవ సభ్యులు, మండల స్థాయి అధికారులు వారి వారి అభివృద్ధి కార్యక్రమాలు ప్రగతి నివేదికలను తీసుకొని సకాలంలో హాజరుకావాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

చౌటుప్పల్, మార్చి 30 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం ఎల్లగిరి క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన గుర్రాల సుదర్శన్ తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. రోడ్డు ప్రమాద వివరాలను సుదర్శన్ భార్య గుర్రాల అనసూయ పోలీస్‌లకు చేసిన ఫిర్యాదులో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గాయపడిన సుదర్శన్ హైబ్రాద్‌లోని పుల్లారెడ్డి స్వీట్ హౌజ్ వద్ద వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. సూర్యాపేటలో వారి బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి అదే రోజు సాయంత్రం భార్యతో కలిసి ప్రయాణికుల డిసిఎం ఎక్కి హైద్రాబాద్‌కు వెల్తున్నాడు. ఎల్లగిరి క్రాస్ రోడ్డు వద్దకు చేరుకున్న సమయంలో డిసిఎం డ్రైవర్‌తో పాటు భోజనం కోసం డిసిఎంను పక్కకు ఆపారు. భోజనం చేసిన తర్వాత తిరిగి డ్రైవర్, సుదర్శన్ ఇద్దరు డిసిఎం వద్దకు వెళ్తున్న క్రమంలో విజయవాడ వైపు నుంచి హైద్రాబాద్ వైపు వెళ్తున్న టిఎస్07 జెసి 6394 మోటార్ సైకిల్ అతి వేగంగా వచ్చి సుదర్శన్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సుదర్శన్ తలకు, కుడికాలికి తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమొదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# శ్రీ లక్ష్మీనారాయణ స్వామి గర్భగుడి ముఖ ద్వారంకు బంగారు తొడుగు

బీబీనగర్, మార్చి 30 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం ముఖ ద్వారానికి బీబీనగర్ మాజీ సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా బంగారు తాపడం చేయించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# సాగర్ సందర్శించిన యు.ఎస్.ఏ దమ్మా ఫౌండేషన్ సిఈఓ

నాగార్జునసాగర్, మార్చి 30, ప్రభాతవార్త:



అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్‌ను శనివారం నాడు యునైటేడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు సీఈఓ శ్రీలంక బౌద్ద గురువు నివిటి గాల బంతే ఆధ్వర్యంలో శ్రీలంకకు చెందిన సుగత కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ మహా లడువే నంద బంతే సందర్శించారు. నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని సందర్శించిన వీరు బుద్దుని పాదాల వద్ద పుష్పాంజలి, వందన సమర్పించిన అనంతరం అక్కడ భద్రపరిచిన బుద్ద ధాతువులు వీక్షించి ప్రార్థనలు చేశారు. అనంతరం పునర్ నిర్మిత బౌద్ద కట్టడాలైన సింహాల విహారము, మహా స్థూపము, స్వస్తిక్ స్తూపము, అశ్వమేధ యజ్ఞశాలవంటి నిర్మాణాలను సందర్శించారు. వీరితోపాటు సికింద్రాబాద్ ఆనంద బుద్ద విహార సంఘ పాల బంతే, ఏలే నాగన్న కొండ మ్యూజియం క్యూరేటర్ కమలహాసన్, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ, బుద్ధవనం సూపర్వైజర్ విష్ణు తదితరులు ఉన్నారు.




# దోపిడికి గురవుతున్న రైతులు

నడిగూడెం,మార్చి30, ప్రభాతవార్త :

ధాన్యం కొనుగోళ్ళలో మిల్లర్లు, ప్రైవేటు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా తరుగు పేరిట రైతులను దోచుకుంటున్నారని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు అన్నారు. స్థానికంగా శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ .. రైతులు ధాన్యం వ్యాపారుల చేతుల్లో దోపిడికి గురవుతున్నారని అన్నారు. అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో ధాన్యం కొనుగోళ్ళను ఆయన పరిశీలించారు. 70 కేజీల చొప్పున బస్తా తూకం వేసుకుని 77.5 కేజీలకు మార్చి తరుగు పేరిట రెండున్నర కేజీలు తగ్గించి రైతులకు 75 కేజీలకు మాత్రమే ధర చెల్లిస్తున్నారని అన్నారు.



ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించక మిల్లర్లు, ధాన్యం వ్యాపారుల చేతుల్లో రైతులు మోసపోతున్నారని అన్నారు. అధికారులు స్పందించి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలని కొల్లు వెంకటేశ్వరరావు కోరారు.

# ప్రశాంతంగా ముగిసిన ప్రతి పరీక్షలు

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండలంలో నిర్వహించిన పది పరీక్షలు శనివారం ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. మునగాల మండల కేంద్రంలో రెండు సెంటర్ల నిర్వహనలో 267 మంది విద్యార్థులకు పూర్తి పరీక్షల్లో 264 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు. పరీక్ష కేంద్రాలు తహసిల్దార్ ఆంజనేయులు, ఎండిఓ రమేష్ దీన్ దయాల్ పరిశీలించారు. రెండు సెంటర్‌లలో ఇద్దరు చీఫ్ సూపర్డెంట్ ఇద్దరు డిపార్ట్మెంట్‌లో ఆఫీసర్లు నిర్వహనలో పకడ్బందీగా నిర్వహించారు.

# దివ్యాంగుల ఎల్ట్రికిక్ బైకులు ప్రారంభం

మునగాల ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఆదిత్య షోరూమ్ నందు ఏడి ఎంఎస్ ఎలక్ట్రిక్ల్ చార్జింగ్ వెహికల్స్ దివ్యాంగుల రిలీజ్ చేశారు. రేపాల గ్రామానికి చెందిన బాబు చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన సుధాకర్ మునగాల ఆదిత్య షోరూంలో ఏడిఎంఎస్ కంపెనీ చార్జింగ్ వెహికల్ తీసుకున్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా చార్జింగ్ వెమికల్స్ తీసుకొచ్చి కంపెనీకి మునగాల ఆదిత్య గ్రూప్ ఆఫ్ చైర్మన్ అన్నం బుచ్చిరెడ్డి తెలిపారు. ఈ వెహికల్స్ మా దివ్యాంగుల భవిష్యత్తు కాపాడతాయని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మేము కూడా భాగస్వాములం అవుతామని ముందుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంఎస్ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ కంటు రామకృష్ణ, షోరూం ప్రొప్రైటర్ అన్నెం బుచ్చిరెడ్డి, కోలా ఆంజనేయులు, రాయల సతీషు, కప్పల చంద్రం, సైదులు, తిరుపయ్య, సురేందర్, బిక్షం, ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

కోదాడ రూరల్,ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా రబీ సీజన్‌లో ఎండిపోయిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మెదరమెట్ల వెంకటేశ్వర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శనివారం రైతు సంఘం పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని నేటికి అమలు చేయలేదని, తక్షణం రైతులు ఇచ్చిన హామీ అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంధం జిల్లా కమిటీ సభ్యులు ఏనుగుల వీరాంనేయులు, నెమ్మాని సంగమయ్య, గొర్రె ముచ్చు మరియన్న, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, కే.వెంకటేష్, జి.నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా పశువులలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

అనంతగిరి ప్రభాతవార్త:



ఈనెల మార్చి 15వ తేదీ నుంచి ఏప్రిల్ 14వ తేదీ వరకు జిల్లాలో ప్రతి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం జరుగుతున్నట్లు, అందుకు ప్రతి రైతు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాల్సి న ఆవశ్యతక ఉందని జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి డాక్టర్ కుమారస్వామి తెలిపారు. అనంతగిరి మండలం గొండ్రియాల పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ.. టీకా చేసిన ప్రతి పశువు యొక్క వివరాలు భారత్ పశుదాన్ మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని వ్యాక్సిన్ రవాణా, కోల్డ్ చైన్ సరిగా ఉండేలా చూడాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఇల్లా అధికారి వెంట గొండ్రియాల జూనియర్ పశువైద్యాధికారి ఎంఎం ఖాన్, పంచాయతీ కార్యదర్శి వీర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ

నడిగూడెం,మార్చి30, ప్రభాతవార్త :



పలు వృత్తులు, జీవన ప్రమాణాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు శనివారం స్థానిక శ్రీసాయిపబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన ఫ్యాషన్ డ్రస్ కంపిటీషన్ ఆకట్టుకుంది. చిన్నారులు తమ అభిరుచులకు అనుగుణంగా భవిష్యత్తులో ఎలాంటి వృత్తి ఎంచుకోవాలో ఆలోచన కల్పించేలా ఇష్టమైన వేషధారణలో విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సులోచన మాట్లాడుతూ ... విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. ఫ్యాషన్ షోలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముగిసిన 10వ తరగతి పరీక్షలు

నడిగూడెం,మార్చి30, ప్రభాతవార్త :

ఈ నెల 18న ప్రారంభం అయిన 10వ తరగతి వార్షిక పరీక్షలు శనివారం ముగిసాయి. సాంఘిక శాస్త్రం పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగింది. మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించారు. సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 141 మంది విద్యార్థులు బాలుర ఉన్నత పాఠశాలలో 157 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఎంఈవో సలీం షరీఫ్ తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సభ్యులు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. తహసిల్దార్ హేమమాలిని, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. 12 రోజుల పాటు జరిగిన ఏడు పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో విద్యార్థులు టాటా బైబై చెప్పుకుంటూ ఇంటి ముఖం పట్టారు.

# నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న పైకం పట్టివేత

నడిగూడెం,మార్చి30, ప్రభాతవార్త :




ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న పైకాన్ని శనివారం పట్టుకున్నట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు. మునగాల మండలం కృష్ణనగర్‌కు చెందిన కేతావత్ శంకర్ నడిగూడెం నుంచి రూ.80వేలు ఎలాంటి ఆధారాలు లేకుండా ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తుండగా వాహనాలు తనిఖీ చేస్తున్న నేపథ్యంలో పట్టుబడ్డట్లు ఎస్సై తెలిపారు. ఎలాంటి ఆధారాలు చూపించకపోవడంతో పైకాన్ని ఎఫ్ఎస్‌టీ అధికారి ప్రతాప్‌సింగ్‌కు రూ.80వేలు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. పైకాన్ని తీసుకెళ్ళేటప్పుడు సరైన పత్రాలను దగ్గర పెట్టుకుని చూపించాలని లేనిపక్షంలో కేసులు నమోదు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

# పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

–అదనపు కలెక్టర్ బి.ఎస్.లత



**ప్రభాతవార్త సూర్యాపేట**: లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని వివిధ హోదాల్లో ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటును నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసి ఓటర్ పేసిలిటేషన్(వీఎఫ్‌సీ) కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పోలీస్, విద్యుత్, హెల్త్, ఆర్‌టిసి, పౌర సరఫరాల శాఖ, అగ్నిమాపక శాఖ, సమాచార శాఖ, రవాణాశాఖల వారీగా పోస్టల్ బ్యాలెట్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు ఎఫ్‌డిఓ రూపేందర్ సింగ్, ఆర్‌టిఓ సురేష్ రెడ్డి, డిఎఫ్ఓ(ఫైర్) షణ్ముక రావు, ఆర్‌టిసి డిఎం సురేందర్, విద్యుత్ శాఖ డీఈ డి.నాయుడు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా పౌరసరఫరాల అధికారి ఊర వెంకటేశ్వర్లు

<u>కట్టంగూర్,మార్చి 30,ప్రభాతవార్త</u>

ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసే లక్ష్యంతో ప్రభుత్వం పిఏసిఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి ఊర వెంకటేశ్వర్లు అన్నారు. కట్టంగూరు మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని అయిటిపాములలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ ధరకు ధాన్యం విక్రయించి నష్టపోకుండా ఉండేందుకుగాను ప్రభుత్వం పిఏసిఎస్ ఆధ్వర్యంలో గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రైతులు తేమ, తాలు లేకుండా శుభ్రమైన ధాన్యాన్ని తీసుకువస్తే మద్దతు ధర పొందవచ్చునన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులకు గురి కాకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. కొనుగోలు జాప్యం చేయకుండా



సత్వరమే జరిగే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ నాగేశ్వరరావు, డీటిసిఎస్ రాచకొండ జ్యోతి, కట్టంగూర్ పిఏసిఎస్ సీఈఓ మల్లారెడ్డి, సెక్టార్ ఎ.ఆర్. సురేష్, ఎఓ శివరామ్, ఎఈఓ రమణ, సెంటర్ ఇంచార్జ్ చెరుకు చంద్రయ్య, యన్.రాంబాబు, సిహెచ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## డిండిలో ఘనంగా 75వ ఉర్సూ షరీఫ్

<u>డిండి, మార్చి 30,ప్రభాతవార్త</u>

మండల కేంద్రంలోని హజరత్ ఖాజయే ఖాజుగా ఖాజా మోహినొద్దీన్ (అజ్మీర్‌దర్గా), హజ్రత్ ఖాజా సయ్యద్‌షా అమీరొద్దీన్ దర్గా 75వ ఉర్సూ గందోత్సవాన్ని శనివారం రోజున భక్తులు ఘనంగా నిర్వహించారు. డిండి పట్టణంలోని బల్మూరి సైదులు ఇంటి నుండి భక్తి పాటలు నడుమ బయలుదేరిన గంధం స్థానిక మహబూబ్ సుహాని దర్గా వద్ద పాతిహా ఆనందరం దర్గా వద్దకు చేరుకుంది. దర్గాకు దట్టీలు పూలు మాలీదా సమర్పించి భక్తులు తమ మొక్కలను చెల్లించుకున్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులతో పాటు భక్తులకు ఇఫ్తార్ విందు దర్గా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో దర్గా సయ్యద్ షా షర్ఫొదిన్, సైదులు, చాంద్ పాషా, శ్రీధర్, చంద్రయ్య, బాబా, మల్లయ్య, టీ సైదులు, వెంకట్ రెడ్డి, నారయ్య, కర్ణాకర్‌రెడ్డి,



గంగాధర్, యాదగిరి, రమేష్, మన్నెమ్మ, అనసూయ, పార్వతమ్మ, చిన్నమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చెల్లించాలని వినతి

<u>దేవరకొండ, మార్చి 30, ప్రభాతవార్త:</u>




దేవరకొండ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 4 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఏఐటిసి ఆధ్వర్యంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి మాట్లాడుతూ 4నెలలుగా జీతాలు రాకపోవడంతో కాంట్రాక్ట్ శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం నెలనెల జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ప్రతి నెల ఒకటో తేదిన వేతనాలు ఇవ్వకపోతే ఏప్రిల్ ఒకటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగుతామని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారు ఏఐటియుసి మండల కార్యదర్శి అల్లమోని మల్లయ్య, కార్మికులు రామేశ్వరమ్మ, తారమ్మ, వెంకటయ్య, కాశయ్య, శ్రీను, సరిత, ఆదిలక్ష్మి, పద్మ, లక్ష్మమ్మ, శాంతి తదితరులు ఉన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి చేయూత

<u>వలిగొండ ప్రభాతవార్త:</u>

మండలంలోని అరూర్ గ్రామానికి చెందిన ఎండి.ఖలీల్ ఇటీవల కాలంలో మృతిచెందగా శనివారం మృతుని ఇద్దరు కుమార్తెలకు ఒక్కరికి రూ.50వేలు చొప్పున ఫిక్స్ డిపాజిట్ చేసి సంబంధించిన పాస్ బుక్కులు వారి కుటుంబ సభ్యులకు స్థానిక గణేషన ఉత్సవ కమిటీ సభ్యులు అందజేయడం జరిగింది. సభ్యులు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి సహకారం చేసిన తుమ్మల నరసయ్య సేవా సమితి సభ్యులకు, 1999 ఎస్ఎస్‌సి బ్యాచ్ సభ్యులకు, సహకరించిన వారికి ఒక్కరికి ఉత్సవ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## పార్టీ మార్పులపై వస్తున్న ప్రచారాలన్ని పుకార్లే

**భువనగిరి, ప్రభాతవార్త :** భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి పార్టీ మారుతున్నారని జరుగుతున్న ప్రచారం వట్టి వదంతువులేనని తుంగతుర్తి, ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గాధరి కిషోర్, గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిలు కొట్టి పారేశారు. శనివారం వారు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పార్టీ అధినేత పిలుపు మేరకు ఏ కార్యక్రమం ఇచ్చినా పైళ్ళ శేఖర్‌రెడ్డి ముందుండి విజయవంతం చేశారని, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం ప్రకటన అనంతరం పైళ్ళ శేఖర్‌రెడ్డి నేరుగా అభ్యర్థితో పాటు తమ నివాసానికి వచ్చారని అన్నారు. పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడి వలే పనిచేయాలన్నారు. ఇచ్చిన హామీలను విస్మరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎక్కడిక్కడ ప్రజల్లో ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రుణమాఫీ రూ.2లక్షలను ప్రకటించాలని, అర్హులైన వారందరికి ఇండ్లు, పెన్షన్‌లు, రేషన్‌కార్డులు పంపిణీ చేయాలన్నారు.

## నేత్రానంద దాయకంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం

<u>వలిగొండ ప్రభాతవార్త:</u>



మండల పరిధిలోని మాందపురం గ్రామంలోని శ్రీ పద్మావతి గోదాసమేత వెంకటేశ్వరస్వామి దేవాలయం 16వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం యాదాద్రి దేవస్థాన విశ్రాంతి ప్రధాన అర్చకులు కారంపూడి నర్సింహాచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా, కన్నుల పండువగా వేద పండితుల మంత్రోత్సరణల మధ్య ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణానికి సొలిపురం వెంకట్ రెడ్డి దంపతులు ముత్యాల తలంబ్రాలను, పట్టువస్త్రాలు సమర్పించారు. కళ్యాణం భక్తులకు కనువిందు కలిగించే విధంగా మహిళ కోలాటబృందాలు, ఆటపాటల నడుమ, సన్నాయి వాయిద్యాల నడుమ బ్యాండ్ మేళాలతో, డప్పు చప్పుళ్లతో ఘనంగా జరిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాన దాత సోలిపురం ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచి సోలిపురం సాగర్ రెడ్డి, సోలిపుర్రం ఉపేందర్ రెడ్డి, సాలిపురం అమరేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కూసంగి రాములు, బోయపల్లి యాదిరెడ్డి, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.




## ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి స్ఫూర్తిదాయకం

<u>నల్లగొండ అర్బన్, మార్చి 30, ప్రభాతవార్త:-</u>



ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ నాయకులు దాసరి ప్రశాంత్ కుమార్, ప్రీతి ప్రశాంత్ కుమార్‌లు అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్జీ కళాశాలలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలషిప్ ఆద్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ 3000 మందిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు కరుణ, దయ, త్యాగంతో జీవించాలని కోరారు. గుడ్ ఫ్రైడే ఈస్టర్ల పండుగల సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రపంచ మంతట నలబై దేశాలలో నిర్వహించే రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏసుప్రభు లోక పాపముల కొరకు సిలువలో ప్రాణం పెట్టాడని సమాధి చేయబడ్డాడని తిరిగి మూడవ రోజున సమాధిని గెలిచి లేచాడని అన్నారు. ఈ ర్యాలీ హైదరాబాద్ రోడ్డు నుంచి రవీంద్ర నగర్ శివాజీ నగర్ రామగిరి నిదుర తిరిగి ఎంజి కాలేజ్‌కి చేరుకుంది. ప్రతి కూడలిలో దైవజనులు దేవుని వాక్యాన్ని బోదించారు. ఈ కార్యక్రమంలో అద్యక్షుడు డేవిడ్‌రాజు, సెక్రెటరీ సైమన్, కోశాదికారి రవికుమార్, ఉపాద్యక్షుడు ఎస్‌కేజాన్ బాబు, గిడియోన్, తిమోతి, సెక్రెకటరీ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ మండలంలో ప్రత్యేక దళాల కవాతు

<u>కట్టంగూర్,మార్చి 30,ప్రభాతవార్త</u>



త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలో శాంతి భద్రతల గురించి కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ నన్నెపంగ శ్రీను ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంతోపాటు, అయిటిపాములలో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా కట్టంగూర్ పోలీస్ సిబ్బందితోపాటు ఐటిబిపి కేంద్ర సాయుధ బలగాలు ఈ కవాతులో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్ఐ శ్రీను మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.

## నేడు అయిటిపాములలో విద్యుత్‌సరఫరా నిలిపివేత

<u>కట్టంగూర్,మార్చి 30,ప్రభాతవార్త</u>

మండలంలోని అయిటిపాములలోని 33/కెవి సబ్‌స్టేషన్‌లో రిపేరు చేయనున్న నేపథ్యంలో ఆదివారం ఉదయం 8.00గంటల నుంచి మధ్యాహ్నం 12.00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ అధికారి(ఎఈ ఆపరేషన్) ఆర్.ఎన్.జె.కుమార్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు ఇట్టి విషయాన్ని గమనించి విద్యుత్‌శాఖ సిబ్బందికి సహకరించాల్సిందిగా కోరారు.




# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

### ...మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

<u>చింతపల్లి,30మార్చి,ప్రభాతవార్త:</u>

ప్రతి ఒక్కరూ శ్రీ అలివేలు మంగ పద్మావతి వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని,దైవ చింతనలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవరకొండ మాజి ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శనివారం చింతపల్లి మండలం గొడుకొండక్ల గ్రామంలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో గత కెసిఆర్ పాలనలో ఆలయాలకు మహర్ధశ వచ్చిందని, రాష్ట్రంలో దేవాలయాలు కెసిఆర్ కృషితో ఎంతో అభివృద్ధి చెందాయన్నారు.స్వామివారి కృప ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ పూరె లక్ష్మణ్,మాజి రైతుబంధు అధ్యక్షులు ఉజ్జిని



విద్యాసాగర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండూరు శ్రీనివాస్,పార్టీ బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్,పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,గ్రామశాఖ అధ్యక్షులు ఆకుతోట నర్సింహ్మా,బిఆర్ఎస్ నాయకులు చింతకుంట్ల విజయ్,కాశగోని వెంకటయ్య,కాశగోని యాదయ్య, బాదేపల్లి పులిరాజు, బాదేపల్లి నిరంజన్,కుంభం శ్రీశైలంగౌడ్,మల్లోజు గోపి,ఆరెకంటి రాధాకృష్ణ,రమావత్ బిచ్య నాయక్,వాంకుడావత్ చందర్‌నాయక్, మామిడి పరమేష్, కోడిదూటి లక్ష్మణ్,ఎర్పుల జంగయ్య, సిమర్ల శ్రీను యాదవ్, జిల్లా జగదీష్, గడ్డం శేఖర్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న : ఎమ్మెల్యే బాలు నాయక్

<u>చింతపల్లి,30మార్చి,ప్రభాతవార్త:</u>

శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతలపల్లి మండలంలోని గోడుకొండ్ల వెంకటేశ్వర నగర్(మాల్)లో శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలలో శనివారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ స్వామివారి దీవెనలు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి ,స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామి



ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, సంజీవరెడ్డి,జాల నరసింహరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగభూషణం,అంగిరేకుల గోవర్ధన్,ఆలయ కమిటి చైర్మన్ పూరె లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరాజ్‌ఖాన్, వైస్ ఎంపిపి యాదిగౌడ్,వద్య దేవేందర్, తిరందాసు కృష్ణయ్య, జానీ యాదవ్, హరిలాల్ నాయక్,రవీందర్‌గౌడ్,మాస భాస్కర్,గుండ్లపల్లి నరసింహారెడ్డి, కుక్కల గోవర్ధన్‌రెడ్డి, లోకసాని శ్రీధర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, కిన్నెర హరికృష్ణ,జటావత్ హరి, శేఖర్‌గౌడ్,శ్రీశైలంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారిగడ్డ బూత్ కమిటి అధ్యక్షులుగా నిమ్మల భిక్షం,నలపరాజు సత్తయ్య

<u>చండూరు రూరల్,30మార్చి,ప్రభాతవార్త:</u>

చండూరు మండలం బంగారుగడ్డ గ్రామంలోబూత్ కమిటి సమావేశం మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు సమక్షంలో శనివారం జరిగింది.ఈ సందర్భంగా198 బూత్‌కు అధ్యక్షుడిగా నిమ్మల భిక్షం,200 బూత్‌కు నలపరాజు సత్తయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమ ఎన్నిక కు సహకరించిన వారికి వారు ధ్యన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో భాజాపా మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,జిల్లా మాజి ఉపాధ్యక్షులు కోమటి వీరేశం,మాజి జాతీయ కౌన్సిల్ సభ్యులు పాల్వాయి సత్యనారాయణరెడ్డి,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మాదగోని



నాగార్జున,బంగారుగడ్డ గ్రామ బూత్ కమిటి సభ్యులు నల్పరాజు యాదగిరి, బోయపల్లి లక్ష్మయ్య,పల్లె వెంకటేష్, నిమ్మల వెంకన్న,మోహన్, సందీప్,అనంత మహీందర్,జకలి మల్లయ్య, భూతరాజు శ్రీశైలం, రాంబాబు, అరవింద్,రవి,వేముల మహేష్,గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యగిరి దేవస్థాన హుండీల లెక్కింపు

<u>వలిగొండ ప్రభాతవార్త:</u>

మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమత్స్యగిరి లక్ష్మీ నరసింహాస్వామి దేవస్థాన పరిధిలోని హుండీలను శనివారం లెక్కించగా 2 నెలల 21 రోజులుకు గాను రూ.8,20,040 ఆదాయము వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎన్.మోహన్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కమీషనర్, దేవాదాయ ధర్మదాయ శాఖ, నల్లగొండ కార్యాలయం నిఖిల్ అర్చకులు సిబ్బంది, భక్తులు, కెనరా బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్స్ వీరేందర్ రెడ్డి, లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షలు ముగిసే.. ఆనందం విరిసే

<u>వలిగొండ ప్రభాతవార్త:</u>



పది పరీఓలు ముగిశాయని విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ నెల 18 నుండి ప్రారంభమై శనివారం ముగియడంతో విద్యార్థుల ఆనందాలకు అవధుల్లేకుండా పోయాయి. పరీక్ష కేంద్రాల సెంటర్‌లలో కేరింతలు కొడుతూ సండది చేశారు. తోటి విద్యార్థులతో ఉల్లాసంగా గడిపి సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. నిత్యం చదువు, పరీక్షల భయంతో బీజీ బిజీగా గడిపిన విద్యార్థులు చిరునవ్వులతో ఒకరినొకరు పలకరించుకుంటూ మళ్ళీ ఎప్పుడు ఎలా కలుస్తామంటూ మనసులో బాధను పంచుకున్నారు. ఇన్ని రోజులు ఒకే చోట చదివాం.. తిట్టుకున్న కొట్టుకున్న మర్చిపోని స్నేహం కలకాలం ఉండాలని కోరుకుంటూ బై బై నువ్వు చెప్పుకుంటూ ఫోన్ నెంబర్లు ఇచ్చి పుచ్చుకున్నారు.

## చండూరు ఎంపిపి రాజీనామా

<u>చండూరు,30మార్చి,ప్రభాతవార్త:</u>

చండూరు మండల ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని ఆమె జెడ్పీ సీఈవో ప్రేమర్ కరణ్‌రెడ్డికి శనివారం అందజేశారు.కాగా సోమవారం ఆమెపై అవిశ్వాస తీర్మాన సమావేశం నిర్వహించనున్న సమయంలో ఆమె ముందస్తుగా రాజీనామా చేయడం జరిగింది.



## బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యునిగా బొడ్డు ఆంజనేయులు

<u>చింతపల్లి,30మార్చి,ప్రభాతవార్త:</u>

దేవరకొండ బార్ అసోసియేషన్ ఎన్నికలు శనివారం దేవరకొండ కోర్టులో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన అడ్వకేట్ బొడ్డు ఆంజ నేయులు బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు.తన ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.పలువురు ఆయనను శాలువాతో సన్మానించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.



## మర్రిగూడ ఎంపిపి మెండు మోహన్‌రెడ్డిపై నెగ్గిన అవిశ్వాసం

<u>మర్రిగూడ,30మార్చి,ప్రభాతవార్త:</u>

మర్రిగూడ ఎంపిపి మెండు మోహన్‌రెడ్డిపై అవిశ్వాసం నెగ్గింది. శనివారం ఎంపిపిపై అవిశ్వాస తీర్మాన సమావేశం జరిగింది.మండలంలో మొత్తం 11మంది ఎంపిటిసిలు ఉన్నారు.. అవిశ్వాసానికి మద్దతుగా చండూరు ఆర్డీవో సమక్షంలో 8మంది ఎంపిటిసిలు ప్రత్యక్షంగా చేతులెత్తారు. 11మంది ఎంపిటిసిలలో ఐదుగురు బిఆర్ఎస్, ముగ్గురు కాంగ్రెస్ ఎంపిటిసిలు ఉన్నారు. కాగా మర్రిగూడ వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేష్‌గౌడ్,లెంకలపల్లి ఏర్పుల శ్రీశైలం,దామర భీమనపల్లి సిల్వేరి విష్ణు, అంతంపేట నేనావత్ బంతిలాల్,కుదాభక్షుపల్లి తుమ్మల వరప్రసాద్‌గౌడ్,తిరుగండ్లపల్లి గండికోట రాజమణి,రామ్‌రెడ్డిపల్లి వెన్నమనేని శోభారాణి,శివన్నగూడెం దాసరి మమతలు అవిశ్వాసానికి మద్దతు తెలిపారు.మరో ముగ్గురు బిఆర్ఎస్ ఎంపిటిసిలు వట్టిపల్లి ప్రస్తుత ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి,నామాపురం ఎంపిటిసి ఊరిపక్క సరిత,ఎరుగండ్లపల్లి దంటు జ్యోతిలు ఈ సమావేశానికి గైర్హాజరు అయ్యారు. అనంతరం విలేకరుల సమావేశంలో చండూరు ఆర్డీవో సుబ్రమణ్యం మాట్లాడుతూ పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు.అయితే నూతన ఎంపిపి ఎన్నిక ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు త్వరలో జరుగుతుందని ఆర్డీవో తెలిపారు.





# సబ్బండ వర్గాలను విస్మరిస్తున్న కాంగ్రెస్ పాలకులు

**పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ బిసిలకు సగం స్థానాలు ఇవ్వాల్సిందే**

**కేసీఆర్ చేసిన తప్పే కాంగ్రెసు చేస్తే మూల్యం చెల్లించిక తప్పదు**

*నార్కట్‌పల్లి, మార్చి 30 ప్రభాతవార్త*

ఎవరి ఓట్లతో గెలిచినామో వారినే విస్మరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో సబ్బండ వర్గాల ప్రజలు గట్టిగా బుద్ధి చెపా ్పలని, రాజకీయాలకు, పార్టీల జెండాలకు అతీతంగా ఏకమై బిసి కులాలు రాజకీయంగా ప్రాముఖ్యత సాధించే వరకు ఐక్యంగా పోరాడాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన మడియా సమావేశంలో బిసి నాయకులతో కలిసి మాట్లాడారు. ప్రస్తుతం జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం సగం పార్లమెంటు స్థానాలు కేటాయించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో బీసీలకు అసెంబ్లీ టికెట్లు ఇస్తానని హామీ ఇచ్చి విస్మరించిందని అయినప్పటికీ కేసీఆర్ ఓటమి లక్ష్యంగా బిసిలకు రాజకీయంగా నష్టం జరిగినా భరించామన్నారు, కానీ నేడు కాంగ్రెస్ పార్టీ సబ్బండ కులాల మద్దతుతో అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా



కాంగ్రెస్ పార్టీలో ఉన్న బిసిలను కాదని ఇతర పార్టీలో ఉన్న అగ్రకులాలను రాత్రికి రాత్రి తీసుకొచ్చి టికెట్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిసి కులగణన చేపట్టాలని బిసిలకు రాజకీయ అధికారం దక్కాలని దేశంలో బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీల రాజకీయ కూటమిని కలుపుకుని ముందుకు వెళుతుంటే ఆయన విధానానికి విరుద్ధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఒకే సామాజిక వర్గానికి పార్లమెంటు టికెట్లు కేటాయించడం చాలా అన్యాయం అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవం నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు పూర్తిగా దీనిని విస్మరించడం చాలా బాధాకరమని అన్నారు. బిసిలకు అన్యాయం చేసి ఒదనే అందరం ఏకమై టీఆర్ఎస్‌ను గద్దె దించాక ఇప్పుడు ఆ పార్టీ మొత్తం 17 స్థానాలకు గాను ఆరు స్థానాల టిక్కెట్లును బిసిలకు ఇచ్చిందని, అదే విధంగా బిజెపి పార్టీ 5 స్థానాలను బిసిలకు ఇస్తే కాంగ్రెస్ మాత్రం ఇప్పటివరకు ప్రకటించిన 12 స్థానాలలో కేవలం మూడు టిక్కెట్లు బిసిలకు అిచ్చిందని ఇతర పార్టీలకు ధీటుగా మిగిలిన స్థానాలను బిసిలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. 60 శాతం పైఆ బిసి జనాభా కలిగిన భువనగిరి, మహబూబ్‌నగర్ నిజా మాబాద్ తదితర పార్లమెంటు స్థానాలు రెడ్డి సామాజిక వర్గానికి చేటాయించి బిసిలకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బిసి ఎస్సీ ఎస్టీలను విస్మరించి ఇతర పార్టీలలో ఉన్న అగ్రకులాలను తమ పార్టీలోకి అరువు తెచ్చుకుని రాజకీయంగా పెద్దపీట వేయడంతోనే టీఆర్ఎస్ కు ప్రజలు గుణపాఠం చెప్పారని ఇటువంటి పరిస్థితి కాంగ్రెస్ తెచ్చుకోకకుండా ఉండాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో నాయకులు వేముల నరసింహ గౌడ్, ముద్దం నరసింహ గౌడ్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నల్ల మధు యాదవ్, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, జెరిపోతుల వీరేశం గౌడ్, ముద్ద మధు, జాజుల కోటయ్య గౌడ్, జాజుల భాస్కర్, అందోజు మహేందర్, మట్టిపల్లి శ్రీనివాస్ యాదవ్, చెన్నారపు సత్తయ్య నాయి, మేడబోయిన రాంబాబు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎం.పి.పిగా భాద్యతలు స్వీకరించిన నాగటి ఉపెందర్

*రామన్నపేట, మార్చి30 ప్రభాతవార్త*



రామన్నపేట మండల ప్రజాపరిషత్తు అద్యక్షునిగా నాగటి ఉపెందర్ శనివారం భాద్యతలు స్వీకరించారు. కాగా ఇటీవల గత ఎం.పి.పి కన్నెబోయిన జ్యోతి బలరాంపై 10మంది ఎం.పి.టి.సి సభ్యులు అవిశ్వాస తీర్మాణం ప్రకటిస్తున్నట్లు జిల్లా అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. నేడు అవిశ్వాససభను ఏర్పాటు చేయనున్న నేపధ్యంలో ఈ నెల 28న జ్యోతి తన రాజీనామా లేఖను జిల్లా కేంద్రంలోని జెడ్పీ సీ.ఈ.వోకు అందించి పదవి నుండి తప్పుకున్నారు. ఈ పదవి ఖాళీ కావడంతో జెడ్పీ సి.ఈ.వో ఆదేశాల మేరకు వైస్ ఎం.పి.పిగా ఉన్న నాగటి ఉపెందర్ ఇంచార్జ్ ఎం.పి.పిగా భాద్యతలను స్వీకరించినట్లు ఎం.పి.డి.వో యాకూబ్ నాయక్ తెలిపారు.

## మండే ఎండలకు చల్లగా చల్ల

**విధ్యార్ధులకు ఉపశమనం కలిగించడానికి ఆసరా**

*నార్కట్‌పల్లి, మార్చి 30 ప్రభాతవార్త*



మండుతున్న ఎండలలో పరీక్షలు రాసే పదవ తరగతి విద్యార్థులకు ఉపశమనం కలగడానికి వారికి ఆసర స్వచ్ఛంద సేవా సంస్థ చల్లగా చల్లను అందజేశారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలలోని విద్యార్థులకు ఆ సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ మరియు సభ్యులు చట్టని మజ్జిగ ప్యాకెట్లను అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ కోసం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఎల్లప్పుడూ ము ందుంటుందని, వివిధ గ్రామాలనుండి పరీక్షలు వ్రాయడానికి వచ్చిన విద్యార్థులకు మండు ఎండలకు కొంత ఉపశమనం కలగడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని, ఆసక్తి గల వారు తమకు సహాయ సహకారాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు శ్రీనివాస్ చారి, యువజన నాయకుడు దైద నాగరాజు, ఎల్లాచారి, లింగస్వామి, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలి

**-ఎమ్మెల్యే వేముల వీరేశం**

*చిట్యాల రూరల్, మార్చి 30,ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలని, గ్రామస్తులంతా ఐక్యమత్యంగా ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. చిట్యాల మండలం లోని మొర్సుగూడెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో ఎమ్మెల్యే పాల్గొని బొడ్రాయిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గ్రామంలోని పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. నిర్వాహకులకు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బొడ్రాయి వంటి గ్రామదేవతల పండుగలను నిర్వహించుకోవడం వల్ల ఐక్యత పెరుగుతుందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, రైతాంగం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్



కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినర్సింహ్మ, నాయకులు ఆవుల యాదయ్య, రుద్రారపు శ్రీను, ఏర్పుల పరమేష్, పెద్దులు, లింగయ్య, వెంకన్న, గ్రామస్తులు, ఉత్సవ కమిటి సభ్యులు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*కేతేపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:*



ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కేతేపల్లి ఆధ్వర్యంలో ఇనుపాముల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం కేతేపల్లి మండల తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల ఎంపిడిఓ బి. శ్రీనివాస్‌రావు, సహకార సంఘం సిబ్బంది నర్సింహ్మ, వెంకన్న, రైతులు మరియు హమాలీలు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యంతో ముందుకు పోవాలి : కృష్ణమూర్తి

*మునగాల ప్రభాతవార్త:*



విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు పోవాలని న్యూ ప్రజ్ఞ ప్రిన్సిపాల్ కాంచని కృష్ణమూర్తి అన్నారు. శనివారం పాఠశాలలో పదవ తరగతి విద్యాభ్యాసం అయిపోయిన విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ నిరంతర విద్యార్థినేని ప్రతిదీ తెలుసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఎస్ఎస్‌సి అనంతరం తీసుకోవాల్సిన కోర్సులను వివరించారు. ప్రణాళిక బద్ధంగా చదవాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు తోలిమెట్టున్నారు. విద్యార్థుల విద్య పట్ల కష్టంగా కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరిరెడ్డి జనార్ధన్, సైదులు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*చిట్యాల, మార్చి 30, ప్రభాతవార్త:*



స్థానిక సింగిల్ విండో ద్వారా కొనుగోలు కేంద్రాన్ని డిఎస్‌ఓ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 370 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులకు మౌలిక వసతులైన నీడ, నీరు, విద్యుత్ సదుపాయాలను కల్పించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఓ ఆర్.కిరణ్‌కుమార్, బ్రహ్మాచారి, నాగరాజు, వెంకటేశ్వర్లు, నర్సి రెడ్డి, నరేష్, యాదయ్య, మధు, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం

- కాంగ్రెస్ ఎప్పుడు పేదలకు అండగా ఉంటే పార్టీ
- ఏఐసిసి ఇంఛార్జ్ దీప్‌దాస్ మున్షీ



**మఠంపల్లి మార్చి 30 ప్రభాతవార్త :** పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి అధికారం లేకపోయినా తెలంగాణలో పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసి కష్ట నష్టాలలో పార్టీకి అండగా నిలిచిన కాంగ్రెస్ కార్యకర్తల కష్టమే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడిందని ఏఐసిసి ఇంఛార్జ్ దీప్‌దాస్ మున్షీ అన్నారు. శనివారం మండలంలోని మట్టపల్లిలో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ప్రచార సనాన్నహక సమావేశం భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ దేశంలో పదేళ్ల బిజెపి మోదీ పాలనలో ప్రజలను అన్ని విధాలుగా మోసం చేశాడన్నారు. రాహుల్ గాంధీ పేదలకు అండగా ఉండేందుకు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారత్ జోడోయాత్ర, మణిపూర్ నుండి మహారాష్ట్ర వరకు న్యాయ్ యాత్ర చేపట్టారనాన్నరు. దేశ ప్రజలు చేతిలో చేయి కలిపి కాంగ్రెస్‌ను గెలిపించేందుకు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. మంత్రి ఉత్తమ్ తోను హెలికాప్టర్‌లో వస్తుండగా ఈ ప్రాంతం సిమెంట్ పరిశ్రమలకు నిలయం అని చెప్పారని, ఇల్లు కట్టేందుకు సిమెంట్ ఎంత అవసరమో, పార్టీ పటిష్టంగా ఉండేందుకు కార్యకర్తలు కూడా ఎంతో అవసరమని ఆమె అన్నారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ సభలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి, పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యేలు బాలు నాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, జైవీర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, వేనేపల్లి చందర్‌రావు, పటేల్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**జానారెడ్డి తన వారసులను పార్టీకి అందించారు... మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

జానారెడ్డి తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్నారని ఆయన కోవలోనే నడిచేందుకు తన కుమారులను ఇద్దరినీ పార్టీకి అందిచారన్నారు. జానారెడ్డి తన రాజకీయ గురువని, తనను ఖమ్మం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని చెప్పింది ఆయనే అనాన్నరు. తాను 25ఏళ్ల వయసు నుండే ప్రజల కోసం పని చేస్తున్నానని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటం, మావోయిస్టుల మూలాలు ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తాను సుదీర్ఘకాలం వివిధ హోదాలలో ప్రజల కోసం పని చేశానని అన్నారు. తన అనుభవం ద్వారా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్, చెవిటి వెంకన్న, పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు భూక్య మంజునాయక్, తన్నీరు మల్లికార్జున్, దొంగరి వెంకటేశ్వర్లు, ఈడు ్రగంటి సుబ్బారావు, అల్లం ప్రభాకర్‌రెడ్డి, ఆదూరి కిశోర్‌రెడ్డి, రాంశెట్టి అప్పారావు, భీముడునాయక్, సక్రునాయక్, సింగారపు సైదులు, గోపాల్, గూడెపు శ్రీను, గెల్లి రవి, సంపత్‌రెడ్డి, చిలక గురవయ్య, కుతుబ్, మహేష్‌గౌడ్, కర్నె వెంకటేశ్వర్లు, ఎం.ఎం.యాదవ్, కుక్కడపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం గ్రామంలో ఎక్సైజ్ సిబ్బందిపై దాడి

- ఇరువురిపై కేసు నమోదు
- ఎక్సైజ్ సిబ్బంది వాహనం అద్దం ధ్వంసం
- ఎక్సైజ్ సిబ్బందిలో ఒకరికి, స్థానిక కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలు



**చింతలపాలెం మార్చి 30 ప్రభాతవార్త :** ఎక్సైజ్ అధికారులపై మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన గుగులోతు తులసి, భూక్య సరస్వతిలు ఇరువురు దాడికి పాల్పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ఎక్సైజ్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారన్నారు. ఈ నేపథ్యంలో గుగులోతు తులసి, భూక్య సరస్వతిలు ఇరువురిపై గతంలో సారాయి విక్రయిస్తున్న కేసులు నమోదై ఉండటంతో అదుపులోకి తీసుకోనుటకు వెళ్లిన ఎక్సైజ్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బందిపై ఎదురు దాడికి పాల్పడ్డారు. ఈ దాడులలో ఎక్సైజ్ సిబ్బంది వాహనం అద్దం ధ్వంసం కాగా ఎక్సైజ్ సిబ్బందిలో ఒకరికి, స్థానిక పోలీస్ కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఎక్సైజ్ ఎస్ఐ దివ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో దాడికి పాల్పడిన ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మత్స్యకారులకు భీ(ధీ)మా



**నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 247 మత్స్య సహకార సంఘాలు**

**ప్రభుత్వం చేయూతతో జిల్లాలో 26,462 మందికి ప్రయోజనం**

**చిట్యాల రూరల్, మార్చి 30, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక చేయూతతో మత్స్యకారుల కుటుంబాలకు భీమా పథకం అందుబాటులో వచ్చింది. ఈ మేరకు ప్రధానమంత్రి మత్స్యయోజన కింద లబ్ది చేకూర్చేందుకు అవకాశం కలిగింది. సామూహికంగా ప్రయోజనం కలిగించేందుకు ఉద్దేశించిన ఈ భీమాను జిల్లాలోని సంఘం సభ్యులందరికీ వర్తించేలా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది.

## జిల్లాలో 247 సంఘాలు, 26,462 మంది సంఘాలు...

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 247 మత్స్య సహకార సంఘాలున్నాయి. వీటిలో 207 మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు, 28 మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు, 5మత్స్య పారిశ్రామిక మార్కెటింగ్ సహకార సంఘాలు, 7 మత్స్యకారుల లైసెన్స్‌దారుల ప్రాథమిక మార్కెటింగ్ సంఘాలకు గాను మొత్తం 26,462 మంది సభ్యులు ఉన్నారు. కుల వృత్తిలో బాగంగా వారు ప్రతి రోజు ప్రాణాలను ఫణంగా పెట్టి చేపల వేటకు వెళ్తారు. చేపలను విక్రయించేందుకు వాహనాలపై ప్రయాణిస్తుంటారు. ఇవే కాకుండా విద్యుదాఘాతం, అగ్ని ప్రమాదం వంటివి జరిగినప్పుడు ఎత్తు నుంచి పడిపోవడం, పాము, తేలుకాటుకు గురవుతుంటారు. ఇలాంటి సందర్భాలలో వారికి అనుకోని సంఘటనలు సంభవించినప్పుడు కుటుంబ సభ్యులు ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో రోడ్డున పడే అవకాశం ఉంది. ఇలాంటి వారికి ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి మత్స్య యోజన పథకాన్ని ప్రవేశపెట్టాయి. ఇందులో మత్స్యకారుల పేరుపై ప్రభుత్వాలు ప్రీమియాన్ని చెల్లించి ఉచితంగా అందజేస్తుంది. మత్స్యకారులు చనిపోయిన శాశ్వత అంగవైకల్యం పొదినా ఈ పథకం కింద పరిహారాన్ని బాధితుడి నామినీకి సాయం అందిస్తారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతుభీమా పథకం మాదిరే దీన్ని వర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు.

## సంఘంలో సభ్యత్వం ఉంటేనే...

నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద తీసుకొచ్చిన గ్రూపు ఇన్సూరెన్స్‌లో మత్స్యకారుల ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. కేవలం ప్రాథమిక మత్స్యకార సహకార సంఘంలో సభ్యులై 18 ఏళ్ళ వయస్సు పైబడి, సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకానికి అర్హులై. వీరికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డబ్బులు భీమా కంపెనీకి జమ చేస్తాయి. సభ్యులు ఎవరూ చెల్లించాల్సిన అవసరం లేదు.

## ప్రయోజనం ఇలా...

మత్స్యకారుడు ప్రమాదవశాత్తు మరణిస్తేనే రూ. 5లక్షలు పరిహారం అందుతుంది. అలాగే శాశ్వత అంగవైకల్యం పొందితే అందులో సగం రూ. 2.50లక్షలు సాయం అందేలా చూస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే దావాఖానా ఖర్చుల కింద రూ. 25వేలు ఇస్తారు. అయితే ఈ ప్రయోజనాలు దక్కాలంటే అర్హత ఉన్న సభ్యులు తమ పేర్లను మత్స్యకారుల సామూహిక ప్రమాద భీమా పథకం (జీపీఏఎస్) సైట్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో నమోదు కాకుంటే మాత్రం భీమా ప్రయోజనాలు అందవని అధికారులు చెబుతున్నారు.

## ప్రమాదం జరిగిన ఆరు నెలల్లో పరిహారం

నిబంధనల ప్రకారం దరఖాస్తు ఫారంలో నామిని తదితర వివారాలన్నీ రాసి కార్యాలయంలో అందించాలి. భీమా ఉన్న మత్స్యకారుల ప్రమాదానికి గురై మృతి చెందినా, శాశ్వత అంగవైకల్యం పొందినా, గాయపడినా వారం రోజులోపు సంబంధిత మత్స్యశాఖ కార్యాలయంలో అందజేయాలి. బాధిత కుటుంబ సభ్యులు వారం రోజుల్లోపు మత్స్యశాఖ కార్యాలయంలో సమాచారం అందించకపోతే పరిహారం నష్టపోయే అవకాశం ఉంది.

## భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : వెంకయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి, నల్లగొండ



మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారందరిని ఈ భీమా పథకంలో అర్హులుగా పరిగణిస్తారు. ఎవరైతే సభ్యులు ఉంటారో వారితో పాటు నామినీగా పేర్కొనే వారి ఆధార్‌కార్డులు, ఇద్దరి బ్యాంకు ఖాతాలు, ఫోన్ నెంబర్లను సంబంధిత పత్రాలతో జిల్లా మత్స్యశాఖ కార్యాలయానికి వస్తే సిబ్బంది సాయంతో పొందుపర్చుకునేందుకు అవకాశం ఉంటుంది. సంఘంలోని 18ఏళ్ళ పైబడిన సభ్యులు మాత్రమే ఈ పథకానికి అర్హులు. రైతు భీమా మాదిరిగానే ఈ పథకం అమలవుతుంది. ఆయా సంఘాల కార్యవర్గ సభ్యులు చొరవ తీసుకొని వీలైనంత త్వరగా ఈ ప్రక్రియ పూర్తి చేసి సద్వినియోగం చేసుకోవాలి.

# వార్త ఎఫెక్ట్

## భక్తులకు మరిన్ని వసతులు ఏర్పాటుకై కసరత్తు

- భక్తులకు మరిన్ని ఏర్పాట్లకై కసరత్తులు
- ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన ఈవో భాస్కరరావు
- హర్షం వ్యక్తం చేస్తున్న యాదగిరీషుని భక్తజనం







**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం తెలంగాణ రాష్ట్ర తలమానికంగా విరాజిల్లుతున్న యాదాద్రిభువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టపై గల శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం నందు గల గుట్టపై దేవస్థాన అధికారులు తాత్కాలిక షెడ్డు నిర్మాణం చేపట్టారు. ఆలయం మొత్తం పూర్తిగా కృష్ణ శిలలతో నిర్మాణమై ఉండడంతో వేసవి ఎండలకు కృష్ణశిలలు వేడెక్కి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు కాళ్ళు కాలుతూ ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఈ నెల 24వ తేదీన ఆదివారం "యాదాద్రిలో ఎండ తీవ్రతకు భక్తుల ఇబ్బంది... ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టని అధికారులు" అనే శీర్షికను వార్త ప్రచురితమైంది. ఈ వార్త కథనానికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి భాస్కరరావు స్పందించారు. దేవస్థానం ఆవరణం మొత్తం తిరిగి పరిశీలించి భక్తులు కాళ్ళు కాలుతూ ఇబ్బందులు పడుతున్నారని, స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ ప్రాంతాలలో భక్తులు కూర్చుని ఉండే విధంగా సౌకర్యం లేదని తెలుసుకున్నారు. వెంటనే దాత సహాయంతో ఈ వేసవి సెలవులలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉండడంతో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సుమారు 23000 ఎస్ఎఫ్‌టీ విస్తీర్ణంలో ఆలయ ఉత్తర రాజగోపురం ముందు గల స్థలంలో జర్మన్ హంగల్స్ వాటర్ ప్రూఫ్ షెడ్డు నిర్మాణం చేశారు. ఈ షెడ్డు కింద సుమారు 5వేల మంది భక్తులు స్వామి వారి దర్శనం అనంతరం సేద తీరే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ షెడ్డు కింద కూర్చునే భక్తుల కోసం చల్లటి త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు కూడా చేస్తున్నట్టుగా తెలిపారు.



యాదాద్రిలో ఎండ తీవ్రతకు

భక్తుల ఇబ్బంది

ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టని అధికారులు

### షెడ్డు నిర్మాణానికి రూ.11లక్షల విరాళం సమర్పించిన దాత

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు కొండపైన తాత్కాలిక షెడ్డు నిర్మాణానికి రూ.11లక్షల విరాళంను శాసనమండలి ప్రోటెం చైర్మన్ విభూపాల్‌రెడ్డి అందజేశారు. గత రెండు నెలల కింద స్వల్ప అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన స్వామి వారికి మొక్కుకున్నారు. మొక్కు చెల్లించేందుకు శనివారం ఆలయానికి కుటుంబ సమేతంగా వచ్చి స్వామి వారిని దర్శించుకుని రూ.11లక్షల నగదును దేవస్థాన కార్యనిర్వహణాధికారి భాస్కరరావుకు అందజేశారు. దాత వెంట శాసనమండలి మాజీ ఛీఫ్ సుధాకర్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, చైర్మన్ బంధువులు రాజేశ్వర్‌రెడ్డి, తులసీరెడ్డి, మల్లిక్‌రెడ్డి, నర్సింహారెడ్డి, భారతినగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పెలిమిల్లి శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### హర్షం వ్యక్తం చేస్తున్న యాదగిరీషుని భక్తజనం



యాదాద్రిలో ఎండ తీవ్రతకు ఇబ్బంది పడుతున్న భక్తులు

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయ ఈవోగా విధులు నిర్వహిస్తున్న భాస్కరరావును యాదగిరీషుని భక్తులు ప్రశంసిస్తున్నారు. ఆలయ ఈవోగా బాధ్యతలు చేపట్టిన అనతికాలంలోనే భక్తుల కోసం అనేక ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పిస్తుండడంతో పలువురు ప్రశంసిస్తున్నారు. సిబ్బంది, అధికారులను సమన్వయం చేసుకుని ఎక్కడైతే భక్తులకు అసౌకర్యంగా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిన వెంటనే కొన్ని గంటలలోనే ఆ సమస్య పరిష్కరిస్తూ భక్తుల సౌకర్యార్థం పనిచేయడం హర్షణీయమన్నారు. ఇదే తరహాలో కొండపైన భఖ్తుల సౌకర్యాలపై ఎప్పటికప్పుడు స్వయంగా పర్యవేక్షణ చేస్తూ భక్తుల సమస్యలు తీర్చాలని కోరుతున్నారు.

# పెపల్లి ఎంపీపీపైన వీగిన అవిశ్వాసం

- సమావేశానికి కోరం సభ్యులు గైర్హాజరు
- భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికల సమావేశం
- న్యాయం వైపే ప్రజాప్రతినిధులు
- ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి



**పెద్దఅడిశర్లపల్లి,మార్చి30,ప్రభాతవార్త:** పిఏపల్లి ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డిపై ఏర్పాటు చేసిన అవిశ్వాసం తీర్మానం శనివారం నాడు విగిపోయింది,గత మూడు మాసాల క్రితం తొమ్మిది సభ్యులతో అవిశ్వాసం ఏర్పాటు చేయాలన్ని ఆర్డీవో కువిన్నవించడంతో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి కోర్టును ఆశ్రయించడంతో ఇంతకాలంగా వాయిదా పడింది,తిరిగి ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించడంతో శనివారం నాడు తిరిగి అధికారులు అవిశ్వాసం సమావేశాన్ని దేవరకొండ ఆర్డీవో శ్రీరాములు సమాక్షంలో ఎంపీడీవో కార్యలయంలో ఏర్పాటు చేశారు,కానీ ఎంపిటీసీ కోరం సభ్యులు సమావేశాన్నికి హాజరు కాలేదు,దీంతో అవిశ్వాసం తీర్మానం విడిపోయినట్లు ఆర్డీవో శ్రీరాములు ప్రకటించారు,మండలంలో 14 మంది ఎంపిటీసీలకు గాను 8 మంది టీఆర్ఎస్,ఆరుగురు కాంగ్రెస్ సభ్యులు కాగా ఇందులో నలుగురు ఇటీవల కాంగ్రెస్‌లో చేరి అవిశ్వాసం ఏర్పాటు చేశారు,కానీ





కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎంపిటీసీ వంగాల ప్రతాప్‌రెడ్డికి మద్దతు ఇవ్వడంతో కాంగ్రెస్‌కు సరిపడగా కోరం లేక పోవడంతో కాంగ్రెస్ సభ్యులు సమావేశానికి హాజరు కాలేదు,దీంతో ప్రస్తుత ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి పదవిలో కొనసాగనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు,కొండమల్లేపల్లి ఎస్ఐ రాంమూర్తి ఆద్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు,మండలంలో టీఆర్ఎస్ శ్రేణులు టీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షలు యోల్గూరి వల్లపురెడ్డి ఆద్వర్యంలో కోదాడ -జడ్చర్ల ప్రదాన రహదారిపై టీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున్న సంబరాలు చేసుకున్నారు,ఈ కార్యక్రమంలో గోవిందునాయక్,గోర్ల శ్రీనివాస్ యాదవ్,నరేందర్,రవి,రహీం,శ్రీనునాయక్,మహేందర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్






**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ శాతం పెరిగేలా చూడాలన్నారు. శనివారం అయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో మీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల అధికారులతో మీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల విధుల నిర్వహించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సి-విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, సువిధ అనుమతులు జాప్యం లేకుండా నిర్ధేశించిన సమయంలో ఇవ్వాలని ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులందరికీ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని, ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులందరి డేటాను ప్రత్యేకించి పోస్టల్ బ్యాలెట్‌కు సంబందించిన వివరాలను సేకరించి ఉంచాలని అన్నారు. సి-విజిల్‌పై విస్తృత ప్రచారం నిర్వహించాలని, స్థానిక చానళ్ళు పత్రికలలో ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టనాలలో టామ్ టామ్ ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. అలాగే 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీకృత కంట్రోల్ రూమ్ 24 గంటలు పని చేస్తూ ఎప్పటి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అలాగే ఓటరు జాబితా సవరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అన్ని రకాల ఫారాలను పరిష్కరించాలని చెప్పారు. అడిషనల్ సీఈవోలు సర్ఫరాజ్ అహ్మద్, లోకేష్ కుమార్లు సోస్టల్ బ్యాలెట్, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది రాండమంఎజేషన్ తదితరు అంశాలపై వివరించారు. జిల్లా నుండి జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చందర్, డిఆర్వో రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, అందరూ ఏఆర్వోలు ఈ వీడియో కాన్ఫరెన్సుకు హాజరయ్యారు.

# ఈ నాటికలు సమాజ మార్పుకు తోడ్పడేదిగా ఉండాలి

**-కళాభారతిలో ఘనంగా నందినీ నాటకోత్సవాలు ప్రారంభం**

**-ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**

*మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త*





మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతి(మినీరవీంద్రభారతి)లో శనివారం జాతీయస్థాయి పద్య, సాంఘికనాటిక పోటీలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, మిర్యాల గూడ సాంస్కృతిక కళాకేంద్రం వారి అధ్వర్యంలో నిర్వహిస్తున్న నందిని నాటక ఉత్సవాలను ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి నాటిక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నాటికలు సమాజ మార్పుకు, మంచిని పెంపొందించేందుకు, నేటి యువతకు ఈ నాటికల విలువలపై అవగాహన కల్పించే విధంగా నాటకోత్సవాలు ఉండాలన్నారు. మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ల రామచందర్‌రావు మాట్లాడుతూ సంస్థ ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ నేడు కళాభారతి అడిటోరియంలో జాతీయస్థాయి నాటకోత్సవాలు నిర్వహించడం అనందంగా ఉందన్నారు. అనంతరం అంధ్రప్రదేశ్ ఎన్‌టిఅర్ జిల్లా వెలగలేరుకు చెందిన వెలగలేరు థియేటర్ అర్ట్స్ వారిచే రాత అనే సాంఘిక నాటకం, మధ్యాహ్నం బాపట్లకు చెందిన శ్రీ విఘ్నేశ్వర నవ్యకళాసమితి వారిచే మనోరమ అనే పద్య నాటకం, సాయంత్రం గుంటూరు చెందిన అమృత లహరి థియేటర్ అర్ట్స్ వారిచే నాన్న నేను వచ్చేస్తా అనే సాంఘిక నాటిక, రాత్రి గోవాడ క్రియేషన్ అసోసియేషన్ వారిచే మూల్యం అనే సాంఘిక నాటిక ప్రదర్శించారు. అద్భుతమైన సాంఘిక, పౌరాణిక, పద్మ నాటకములు మిర్యాలగూడ కళాభారతి మినీ రవీంద్రభారలో ప్రదర్శించబడినవి. ప్రేక్షకులు నాటకాలు తిలకించి చప్పట్లతో కళాకారులను ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్షులు బోయినపల్లి భుజంగరావు, గ్యార సాయిలు, ప్రధానకార్యదర్శి పులి కృష్ణమూర్తిశర్మ, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మినారాయణశర్మ, అర్గనైజింగ్ సెక్రటరీ పరిమి రామావతారం, ప్రచారకార్యదర్శి మామిడాల ఉపేందర్, పయ్యావుల శ్రీనివాస్‌రావు, బాపనయ్య, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూమి కబ్జాకు యత్నం..దాడి ఘటనపై పోలీసులకు ఫిర్యాదు

*మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త*





తన భూమి కబ్జా చేసేందుకు ప్రయత్నించిన పెద్ది సైదులు శుక్రవారం భూమి చుట్టూ ఉన్న హద్దురాలు కంచెను ధ్వంసం చేసి తిరిగి తమ అఫీస్‌లో ఒంటరిగా ఉన్న తమపై అనుచరులతో కలిసి వచ్చి దాడులకు పాల్పడ్డారని మిర్యాలగూడ పట్టణానికి చల్లా శ్రీనివాస్, కొండా సైదులు అవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం గూడూరు శివారులోని సర్వే నెంబర్ 29/6/1/1లో తమ భూమిలో కొంత గతంలో పెద్ది సైదులుకు విక్రయించామని, అతను అ భూమి ఇతరులకు ప్లాట్లుగా విభజించి అమ్ముకున్నాడని తెలిపారు. పాత అగ్రిమెంట్లు చూపిస్తూ 10 గుంటల తన సొంత భూమిలో శుక్రవారం కొంతమందితో అక్కడికి చేరుకొని తాను నిర్మించుకున్న హద్దురాలను కంచెను ధ్వంసం చేశారన్నారు. తిరిగి రాత్రి సమయంలో సైదులు కొంతమంది అనుచరులను వెంటవేసుకొని వచ్చి హౌసింగ్‌బోర్డులోని తన కార్యాలయంలో ఒంటరిగా ఉన్న తాను, కొండా సైదులుపై దూర్భాషలాడుతూ దాడులకు పాల్పడ్డారని వెల్లడించారు. వెంటనే 100కు ఫోన్ చేయడంతో ఒన్‌టౌన్ పోలీసులు అక్కడికి చేరుకోవడం చూసి దుండగులు పారిపోయారని బాధితుడు తెలిపారు. తమ అస్తులను ధ్వంసం చేయడమే కాక తమపై దాడులకు పాల్పడ్డ పెద్ది సైదులు అతని అనుచరులు నుండి తమకు ప్రాణహాని ఉందంటూ అవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటపై వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# నమూనా ఎన్నికలు నిర్వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

*వలిగొండ ప్రభాతవార్త:*



జిల్లా విద్యాధికారి యాదాద్రి భువనగిరి ఆదేశానుసారం మండలంలోని వేములకొండ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నమూనా ఎన్నికల నిర్వహణ కార్యక్రమాన్ని విద్యార్థులచే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎన్నికల అధికారుల పాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గంటేపాక యాదగిరి మాట్లాడుతూ.. ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని, ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఈ నమూనా ఎన్నికల్లో ధన్యబోయిన కిషోర్ కుమార్ విద్యార్థి ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.మనోహర్, ఎస్.నరేందర్ రెడ్డి, గులాం జిలాని, ఎన్.ప్రభాకర్ నుస్రత్ సుల్తానా, సిహెచ్.అనిత, కంటేపాక యాదగిరి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఫంక్షన్‌హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిదులు,అధికారులు

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

పీలాయిపల్లిలో నూతనంగా నిర్మించిన ఎస్సారెస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ సందర్భంగా మాజీ ఎంపీ బూర నర్సా గౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, ఎంపీ జడ్పిటిసి కోట పుష్పలత, మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, ఎంపీటీసీ పవరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, రైతు సమయ సమేతంగా రావుల శేఖర్ రెడ్డి, గ్రామ శాఖ మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.






# మిర్యాలగూడలో రన్‌ఫర్ జీసస్ ర్యాలీ

*మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త*



గుడ్‌ఫ్రైడ్ వేడుకల్లో భాగంగా శనివారం మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన రన్‌ఫర్ జీసస్ ర్యాలీని హనుమాన్‌పేట ఫైఓవర్ బ్రిడ్జి వద్ద మిర్యాలగూడ ఫాస్టర్లతో కలిసి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) ప్రారంభించారు. శాంతి స్నేహభావంతో కూడిన జీవనం కోసం జీసస్ అచరించి చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు, క్రీస్తు ఉపాసకులు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

*మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త*



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్వర్యంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లిలో శనివారం ఏర్పాటు చేసిన నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశానికి మిర్యాలగూడ నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అధ్వర్యంలో చేపట్టిన కాంగ్రెస్ ర్యాలీని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. రఘువీర్‌రెడ్డి గెలుపే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్యయాదవ్, పైడిమర్రి నర్సింహ్మారావు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, గోదాల జానకీరాంరెడ్డి, గాలం వెంకన్నయాదవ్, సారెడ్డి శంకర్‌రెడ్డి, కందుల నర్సింహ్మారెడ్డి, అంగోతు చక్రీనాయక్, వలసాని అర్జున్‌యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**-పట్టణ అధ్యక్షుడు హన్మంతరెడ్డి**

*మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణ బిజెపి అధ్యక్షులుగా తుమ్మలపల్లి హన్మంతరెడ్డిని నియమిస్తూ అపార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్‌రెడ్డి ఉత్తంర్వులను జారీ చేసి నియ ామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హన్మంతరెడ్డి మాట ్లాడుతూ పట్టణంలోని పలు వార్డులను పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. పార్టీ అదేశాల మేరకు పనిచేస్తానని, కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వారిలో చైతన్యం తీసుకవస్తానన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు వర్షిత్‌రెడ్డి, బిజెపి నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, రేపాల పురుషోత్తంరెడ్డి, ఎడ్ల రమేష్, భాణావత్ రతన్‌సింగ్‌నాయక్, బండారు ప్రసాద్‌లతో పాటు పార్టీ జిల్లా, నియోజకవర్గ, పట్టణ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా దేవాతామూర్తుల విగ్రహప్రతిష్టాపన మహోత్సవం

**త్రిపురారం,30మార్చి,ప్రభాతవార్త:**

మండలంలోని రాజేంద్రనగర్,అల్వాల్ పాడు గ్రామాలలో నూతనంగా నిర్మించిన యాదవుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ గంగాభాని ,పోతరాజు,ఎలమంచమ్మ దేవి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్స వ కార్యక్రమం శనివారం అంగరంగ వైభంగా ,కన్నుల పండుగగా,శోభాయమానంగా, సంప్రదాయ పద్ధతిలో అత్యంత భక్తి శ్రద్ధలతో పండితుల వేద మంత్రోచ్ఛరణలమధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రహ్మశ్రీ కొంకపాక రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలోని వేద పండితులు ఉదయం9:36 నిముషాలకు బ్రహ్మ ముహూర్తంలో నవధాన్యాలతో దేవతా మూర్తుల విగ్రహాలను ప్రతిష్టించారు.ఈ సందర్భంగా పుణ్యదంపతులు,కుల పెద్దలు ఆలయ నిర్మాణదాత ,తాజా మాజి సర్పంచ్ చెవుల రామయ్య యాదవ్,జానకి,ఆలయ చైర్మన్ బొలిగొర్ల సైదుల ు,లక్ష్మమ్మ,గుడిపాటి లచ్చయ్య,చంద్రమ్మ,రామాలయ కమిటి చైర్మన్ గుడిపాటి రవికుమార్,ు ్వప్న,గుడిపాటి వల రాజు ,నాగమ ్మ,మైలారుశెట్టి సైదయ్య,వీర భద్రమ్మ,గుడిపాటి ఎల్లయ్య, మల్లమ్మ, గుడిపాటి చంద్ర య్య,పద్మ,గుడిపాటి వెంకన్న, శోభ,రావుల పుల్లయ్య సైదమ్మలు ప్రత్యేకంగా గణపతి పూజ,పూజా కర్మణ ం,ప్రజాహా వచరం,గం ్త,దాతున్యాసం,దృష్టి కుంభం,హోమాలు నిర్వహించారు.దేను దర్శనం,ఎ ూర్ణాహుతి, ఆశీర్వచనం,యజ్ఞ ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా



బంధుమిత్రుల రాకతో పండుగ వాతావరణం నెలకొన్నది.అనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

**ప్రత్యేక పూజలు:**

శ్రీశ్రీశ్రీ గంగాభవాని పోతరాజు ఎలమంచమ్మ దేవతామూర్తులకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ఆదర్శ రైతు మర్ల అనిల్‌రెడ్డి, అనుముల శంకర్‌రెడ్డి,సేవా నాయక్‌లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు,ఆలయ కమిటి సభ్యులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

# బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధిగా శోభారెడ్డి

**పెన్‌పహాడ్,30మార్చి,ప్రభాతవార్త:**

బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధిగా పెన్ పహాడ్ మండలంలోని లింగాల గ్రామానికి చెందిన శోభారెడ్డి ఎంపికైనట్లు పార్టీ రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు శిల్పారెడ్డి ప్రకటించారు.కాగా ఆమె నియామక పత్రాన్ని సూర్యాపేట బిజెపి కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరావు చేతులమీదుగా శనివారం అందజేశారు.ఈ సందర్భంగా శోభారెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా,మండల,గ్రామాల స్థాయి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర,బూర మల్సూర్ గౌడ్,ధనుంజయ్‌గౌడ్,అబిద్,క్రాంతిరెడ్డి,అ్రూరి శివ,సలీం,మండల ప్రధాన



కార్యదర్శి తల్లపెల్లి మధు,మండల మహిళా అధ్యక్షురాలు మామిడి సంధ్య,మామిడి శ్రీనివాస్, మామిడి సోమయ్య,సురభి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# వన నర్సరీల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలి

## -మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ

**మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త**



మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న వన నర్సీలను సమర్థవంతంగా చేపట్టాలని మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో వననర్సరీ, సెగ్రిగేషన్‌షెడ్‌లను ఎంపిఓ పద్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వననర్సరీలో చనిపోయిన మొక్కలస్థానంలో ఖాళీ బ్యాగులను విత్తనాలనారుతో నింపాలని, మొక్కల సంరక్షణకు సెటినెట్టు ఏర్పాటు చేయాలన్నారు. తడిపొడి చెత్తలను వేరు చేసి వర్మీకంపోస్ట్ ఎరువులు తయారు చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్య పనులతో పాటు వ్యర్థాల తొలగింపు చేపట్టి డంపింగ్‌యార్డ్‌కు తరలించాలన్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, ఫీల్డ్‌అసిస్టెంట్ జ్యోతి తదితరులున్నారు.

## సర్వ మానవ కళ్యాణం చూపేది యేసు భోధనలు

**శాలిగౌరారం ప్రభాతవార్త:**

పాపంతో నిండిన ప్రపంచాన్ని పరిశుద్ధ పర్చడానికే యేసు తన రక్తాన్ని చిందించాడని, మానవులంతా ఒకరికి ఒకరు సాయం పడుతు ఐకమత్యంగా ఉండాలనేది యేసు ప్రభు సూచిన మార్గమని యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా గౌరవాధ్యక్షులు జిల్లా శ్యాంసన్ అన్నారు. యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ శాలిగౌరారం మండల శాఖ ఆధ్వర్యంలో వంగమర్తి గ్రామంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మతిస్థిమితం లేని మహిళను బంధువులకు అప్పగించిన పోలీసులు

## -ఏఎస్ఐ యాదగిరికి అభినందనలు

**మాడ్గులపల్లి ప్రభాతవార్త:**




తప్పిపోయిన మహిళ మాడ్గులపల్లి మండలం చెర్వుపల్లి వాగు దగ్గర ఒంటరిగా ఉన్నట్లు శనివారం సామాజిక మధ్యమాల ద్వారా సమాచారం అందుకున్న మాడ్గులపల్లి ఏఎస్ఐ యాదగిరి సకాలంలో స్పందించి ఆమె ఆచూకీ తెలుసుకొని బంధువులకు అప్పగించారు. మతిస్థిమితంలేని మహిళ నాగర్ కర్నూల్ జిల్లా, వారగొండకు చెందిన మహిళగా గుర్తించిన ఏఎస్ఐ యాదగిరి బంధువులకు సమాచారం అందించడంతో బంధువుల పోలీసు స్టేషన్‌కు రాగ మహిళను పోలీసులు బంధువులకు అప్పగించారు. మతిస్థిమితం లేని మహిళ ఆచూకీ తెలుసుకోవడంలో చకచక్యంగా వ్యవహరించి కీలక పాత్ర పోసించిన ఏఎస్ఐ యాదగిరి, కానిస్టేబుల్ సుదర్శన్‌లను ఎస్ఐ శోభన్‌బాబు అభినందించగా మహిళ బంధువుల కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టుబడ్డ చైన్ స్నాచర్!

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

భువనగిరి మండలం అనంతారం చౌరస్తా వద్ద శనివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా చైన్ స్నాచింగ్ దొంగ పట్టుబడ్డాడు! వివరాల్లోకి వెళితే పకీర్ గూడెంకు చెందిన గంగాదేవి సాగర్ అనుమానాస్పదంగా, అటు ఇటు తిరుగుతుండగా అదుపులోకి తీసుకొని విచారించగా మండల పరిధిలోని హనుమాపురంలో రాత్రి 8 గంటల సమయాన రంగా నీలమ్మ ఇంట్లో చొరబడి చైన్ స్నాచింగ్‌కు పాల్పడింది. తనే అని గతంలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ తాగుడికి బానిసై దొంగతనాలకు పాల్పడేవాడినని, నేరం ఒప్పుకున్నాడని, నిందితుడి నుండి నాలుగు తులాల పుస్తెలతాడు, పల్సర్ బైకు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.




**మెతే, పెన్‌పహాడ్, సూర్యపేట,ఆత్మకూర్,**

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూరు

**త్రిపురారం,30మార్చి,ప్రభాతవార్త:**

ప్రస్తుత యాసంగి సీజన్‌లో ఎంటియు 1010 రకం ధాన్యం కొనుగోలు చేసేందుకు మండలంలో 6 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూరు అయినట్లు ఐకెపి ఏపిఎం ఎస్.అశోక్ కుమార్ తెలిపారు.శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని బొర్రాయిపాలెం , అల్వాలపాడు, పెద్దదేవులపల్లి, త్రిపురారం, కొణతాలపల్లి, అప్పలమ్మగూడెం గ్రామాలలో మంజూరు అయిన ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యం రూ.2203లు, కామన్‌గ్రేడ్ ధాన్యం రూ.2183లకు కొనుగోలు చేయనుననట్లు ,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆయన వెంట సిసి మురళి తదితరులు ఉన్నారు.

# కామ్రేడ్ పుప్పాల సత్తమ్మ సంతాప సభ

**ఆత్మకూర్(ఎస్),30మార్చి,ప్రభాతవార్త:**



టిపిటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పుప్పాల వీరనన మాతృమూర్తి పుప్పాల సత్తమ్మ సంతాప సభ పుప్పాల గూడెంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఏకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి.కోటేశ్వర్‌రావు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ పుప్పాల సత్తమ్మ విప్లవకారులను ఆదరించిందని,ఆమె పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉందని ఆమె చేసిన త్యాగాలను ఈ సందర్భంగా కొనియాడారు.కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి విప్లవజోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పుప్పాల వీరన్న, నాయకులు సుభాష్, పుప్పాల రవికుమార్,ఏకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మయ్య,దేగల జనార్ధన్, డాక్టర్ రంగారెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,అరుణోదయ, డిటిఎఫ్,పిడిఎస్‌యు,పివైఎల్ అధ్యక్షులు,కార్యదర్శులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**ఆత్మకూర్(ఎస్),30మార్చి,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పాతర్లపహాడ్ గ్రామంలో శనివారం పశువులకు ఉచితంగా సామూహిక గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కుమారస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పశు పోషకులు,రైతు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి టీకాలు వేయించి పశువులను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య సిబ్బంది 397 పశువులకు టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య సిబ్బంది,మండల పశువైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్ళకు పకడ్బందీగా నిర్వహించాలి

## -జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్





భువనగిరి ప్రభాతవార్త:

జిల్లాలో ఏప్రిల్ 1వ తేదీ నుండి చేపట్టే ధాన్యం కొనుగోళ్ల పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్ ఐకేపీ సిబ్బందికి సూచించారు. శనివారం యాసంగి వరి ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐకేపీ అధికారులు, సీసీలు, మెప్మా, సెంటర్ల నిర్వాహకులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ప్రతి మండల కేంద్రంలో ఒక ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్నందున రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లకు అన్ని చర్యలు తీసుకోవాలని, వచ్చే 15 తేదీలోగా మొత్తం 323 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని, వీటిలో 85 ఐకేపీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి పూర్తిస్థాయిలో మద్దతు ధర పొందేలా సంబంధిత అధికారు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ.2203, సాధారణ రకానికి రూ.2183 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, వేసవి తీవ్రత దృష్ట్యా కేంద్రాల వద్ద తగిన నీడ, నీటి వసతి కల్పించాలని, తేమ కొలిచే యంత్రాలు, ధాన్యం శుద్ధి యంత్రాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బంది పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తిస్థాయి మద్దతు ధర అందేలా చూడాలని, ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గోపి కృష్ణ, అడిషనల్ పీడీ శ్రీనివాస్, డీపీఎం సునీల్ తదితరులు పాల్గొన్నారు.




# ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురి కావద్దు

## -స్వీప్ నోడల్ అధికారి ఎంఏ కృష్ణన్

భువనగిరి ప్రభాతవార్త:

పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని స్వీప్ ప్రచార కార్యక్రమాలలో భాగంగా శనివారం కలెక్టరేటు కార్యాలయ ఆవరణలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో ఐకేపీ సిబ్బంది, ఎపిఎం, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో కలిసి మానవహారం కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు వారంతా ఓటు హక్కు కలిగి ఉంటాము, పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేస్తాము, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నైతిన ఓటింగ్ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఏ.కృష్ణన్, అడిషనల్ పీడీ శ్రీనివాస్, డిపిఎం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సదస్సు వ్యవసాయ ప్రదర్శన

## -గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం

## -రాజేంద్రనగర్ విద్యార్థినీలు



మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక క్లస్టర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్స్, విద్యార్థినీలు వారి అనుభవాలను రైతులతో చర్చించడానికి సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ, మండల వ్యవసాయ అధికారి సుబ్బురి, సుజాత, ఏరువాక కేంద్రం యాదాద్రి భువనగిరి జిల్లా శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్, యాజమాన్య సంస్థ వెంకటేష్, ఐఎఫ్ఎఫ్‌సిఓ సూరజ్ శనివారం రైతు వేదిక క్లస్టర్‌లో పాల్గొని మాట్లాడుతూ.. నేల పరిరక్షణ, యాజమాన్య పద్ధతులు ప్రతి పంటలు యాజమాన్య పద్ధతులు కోతులు, అడవి పందుల నుండి పంటలను కాపాడుకోవాల్సి న పద్ధతులను, యూరియా డిఏపి వాడకాన్ని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా గత ఐదు నెలలుగా రైతులకు క్షేత్రస్థాయిలో చేపడుతున్నటువంటి వ్యవసాయ పద్ధతులను గూర్చి తెలియజేయడం, రైతులకు సహకరించినటువంటి రాజేంద్రనగర్ విశ్వవిద్యాలయం విద్యార్థీనీలకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టార్ తహసిల్దార్ శాంతిలాల్, ఎంపీడీవో ఇందిరా, ఏఈఓలు సంధ్య, రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా తునికి దశరధ

ఆలేరు ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధిగా ఆలేరు పట్టణానికి చెందిన తునికి దశరధ నియామకం అయ్యారు. శనివారం భువనగిరి ఆపార్టీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ తునికి దశరధకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తునికి దశరధ మాట్లాడుతూ.. ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్‌పై పోరాడుతమాన్నారు. బీజేపీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్, రాష్ట్ర ఓబీసీ కార్యదర్శి కమిటీ కారి కృష్ణ, ఆలేరు పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల ఐడియా శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బందెల సుభాష్, శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉరేసుకొని ఆలయ పంతులు ఆత్మహత్య

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రం సాయిబాబా ఆలయంలో పంతులుగా పనిచేసే శుభం పాండే(30) గుడి పక్కన రూమ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుభం పాండే స్వస్థలం మధ్యప్రదేశ్ కాగా మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రాథమికంగా అనుమానాస్పంద మృతిగా నిర్ధారించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా మేకల శ్రీనివాస్ నియామకం

తుర్కపల్లి ప్రభాతవార్త:

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్ యాదవ్‌ని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేకల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మండలానికి జిల్లా కమిటీలో సముచిత స్థానం కల్పిస్తున్న జిల్లా అధ్యక్షులుకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో బీజేపీ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, అన్ని వేళలా అందుబాటులో ఉండి సహాయ సహాకారాలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు శత్రు నాయక్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన భాజపా నాయకులు మల్లారెడ్డి

ఆత్మకూర్(ఎం) ప్రభాతవార్త:



ఆత్మకూర్(ఎం) మండలంలోని టీ.రేపాక గ్రామానికి చెందిన ఏనుతుల సాయిలు అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు బీజేపీ నాయకులు తడిసిన మల్లారెడ్డి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమలో బీజేవైఎం జిల్లా నాయకులు పిక్క పరుశురాం, బూత్ అధ్యక్షులు కడకంటి కిరణ్, బీజేవైఎం మండల నాయకులు చింతల నవీన్, జిగరి అశోక్, శివాజీ యూత్ ఉపాధ్యక్షులు గూడూరు సందీప్ రెడ్డి, కోట నవీన్, మహేష్, కడకంటి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అనంతరం శేష జీవితం ఆనందంగా గడపాలి

ఆలేరు ప్రభాతవార్త:

పదవి విరమణ అనంతరం శేష జీవితం ఆనందంగా గడపాలని ఆలేరు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో ఆలేరు తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన కేతావత్ కిష్టు ఘనంగా సన్మానించారు. మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్‌లు ప్రణయ్ ప్రదీప్, ఆర్ఐలు నరేందర్ చారి, సత్యనారాయణ, సర్వేయర్ శ్రీనివాస్ రెడ్డి, ధరణి ఆపరేటర్, నందు, ఉపేందర్, కార్తీక్, సాయి తేజ, భవాని, నిరోషా, కృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి బిఆర్ఎస్, మతతత్వ బిజెపిలను ఓడించండి

## - సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి శివకుమార్

నేరేడుచర్లటౌన్ మార్చి 30 ప్రభాతవార్త



రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అవినీతి బిఆర్ఎస్, మతతత్వ బిజెపి పార్టీలను ఓడించాలని సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివకు మార్ పిలుపునిచ్చారు. శనివారం నేరేడుచర్ల పట్టణంలో సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ కన్వీనర్ వాస పల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రత్యేక ఎజెండా రూపొందించి ఆర్ఎస్ఎస్ భావాలను ప్రజల్లో నింపాలని, మతాన్ని, కులాన్ని పెంచిపోషిస్తూ దేశంలో విద్వేషాన్ని పెంపొందిస్తున్నారని ఆరోపించారు. మొన్నటి మణిపూర్ సంఘటన ఉదాహరణగా చెప్పవచ్చున్నారు. రాముడు పేరుతో రాజకీయం చేస్తూ మైనార్టీలను, దళిత,బహుజనులను ఈ దేశంలో జీవించే హక్కును కోల్పోయేలా చేస్తున్నారని విమర్శించారు. దేశ సంపదను అంబానీ, ఆదానికి కట్టబెట్టి సామాన్యుడిని మరింత పేదరికంలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దేశంలో నిరుద్యోగం పెరగడంతోపాటు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌లో బిఆర్ఎస్ ప్రధాన ముద్దాయిగా నిలిచిందన్నారు. ఓట్ల కోసం వచ్చే పార్టీ నాయకులను ప్రశ్నించి, ప్రజా సమస్యలు పరిష్కరించే వారిని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాసా కర్ణాకర్, పిఓడబ్ల్యు నియోజకవర్గ కన్వీనర్ సందా సత్తెమ్మ, శ్రీను, పావని, పడిశాల మరియమ్మ, మల్లీశ్వరి, లక్ష్మి, రమణ, దుర్గ, మాలాంబి, లక్ష్మయ్య, కోటమ్మ, ఫాతిమా, సయ్యద్, సుమలత, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భేరీపూజ, దేవతా ఆహ్వాన ఉత్సవం

మేళ్లచెరువు మార్చి 30 ప్రభాతవార్త



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం కళ్యాణ బ్రహ్మోత్సవ రెండవరోజు కార్యక్రమంలో భాగంగా భేరీపూజ, సకల దేవతా ఆహ్వాన ఉత్సవం, తిరుప్పావై తిరువీధి ఉత్సవం, ధ్వజారోహణము, సహస్ర కమ లార్చన, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, గోపూజ, నిత్యపూర్ణాహుతి, పంచామృత అభిషేకములు, దైవనామస్మరణ భజనలు, పల్లకీ సేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి, మునగాల రామమోహన్‌రావు అరుణ, శ్రీనివాసరావు, డాక్టర్‌నాగేశ్వరరావు, జగన్నాధరావు, ముడుంబై శ్రీమన్నారాయణాచార్యులు, నర్సింహాచార్యులు, భట టర్‌స్వామి, నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పరిశ్రమ అన్ని విభాగాల అధికారులు, శ్రీశ్రీశ్రీ జీయర్‌స్వామివారి శిష్యబృందం, అనేక మంది వేదపండితులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కరువుకు రాజకీయ పార్టీలు కారణం కావు

## సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు ధూళిపాల

నేరేడుచర్లటౌన్ మార్చి 30 ప్రభాతవార్త



తెలంగాణలో కరువుకు రాజకీయ పార్టీలు కారణం కావని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు, తెలంగాణ వ్య.కా.సం.సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు అభిప్రాయపడ్డారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఒక రాజకీయ పార్టీకి చెందిన నేతలు పొలాలు ఎండిపోతున్నాయని, తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని ప్రజలకు సానుభూతి తెలియజేస్తూనే మరోపక్క ప్రస్తుతం నెలకొని ఉన్న నీటి ఎద్దడికి, కరువుకు మరొక రాజకీయ పార్టీ అని పత్రికా ప్రకటనలు ఇస్తున్నారని ఆరోపించారు. గత సంవత్సరం వాతావరణంలో ఎల్ నినో ఏర్పడటం వల్లనే తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి భూగర్భ జలాలు అడుగంటి పోయాయని అన్నారు. కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికి మాత్రమే చౌకబారు ప్రకటనలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు చాలా విజ్ఞులని వారిని మోసం చేయడం ఎవరితరం కాదన్నారు. నిజంగా ప్రజలపై, రైతులపై ప్రేమ ఉంటే అధికారంలో ఉండి దశాబ్దకాలంగా సంపాదించిన వందల వేలకోట్ల రూపాయలను రైతులకు, ప్రజలకు విరాళంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేగానీ క్షేత్రస్థాయి పొలాల పరిశీలన పేరుతో గ్రామాలలో కొన్ని ఎండిపోయినపొలాల వద్ద ఫొటోలుదిగి పత్రికలకు ఫోజులివ్వడం సరికాదన్నారు. ప్రస్తుతం ఉన్న నీటి ఎద్దడిని ఎదుర్కోవాలంటే తీసుకోవలసిన చర్యలపట్ల ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు చేయాలి తప్ప చౌకబారు విమర్శలు మానుకోవాలని హితవు పలికారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ యాత్రను విజయవంతం చేయండి

మోత్కూర్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు యాత్రను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కొణతం యాకుబ్ రెడ్డి, తీపిరెడ్డి మేఘారెడ్డిలు కోరారు. ఆదివారం భువనగిరి కేంద్రంలో జరుగు బీఆర్ఎస్ భువనగిరి పార్లమెవంట్ నియోజకవర్గ సమావేశానికి మండల, మున్సిపాలిటీ నుండి అధిఖ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, మాజీ ఎంపీటీసీ జంగ శ్రీను, దాసరి తిరుమలేష్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, మత్రి అనిల్, కూరెళ్ళ పరమేష్, పనుగాళ్ళ విష్ణు, అన్నందాసు విద్యసాగర్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిట్ట సాయి కుమార్, దాసరి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన కోదండ రామలింగేశ్వరస్వామి ప్రతిష్ట మహోత్సవములు

పాలకవీడు మార్చి 30 ప్రభాతవార్త



పాలకవీడు మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీకోదండ రామలింగేశ్వరస్వామి ప్రతిష్ట మహోత్సవములు శనివారం మంగళ వాయిద్యాలతో, యాగశాలకు మామిడి తోరణాలతో అలంకరించి గణపతిపూజ, పుణ్యాహవచనము, రక్షాబంధనం, పంచగవ్యప్రాసన, దీక్షాధారణ, రుత్విక్‌వరుణ సర్వతోబద్రి, మండపారాధనలుయాగశాల ప్రవేశం, యోషిని, వాస్తుక్షేత్ర పాలన, నవగ్రహ మండపారాధనలు, పంచగవ్యాదివాసం, (యంత్రాలు, విగ్రహాలకు) అనుస్థానములు నిర్వహించినట్లు దేవాలయ నిర్మాణ కమిటి ముఖ్యులు బైరెడ్డి జితేందర్‌రెడ్డి తెలిపారు.

# హుజూర్ నగర్ వార్త



# బూరగడ్డ దేవాలయంలో బహిరంగ వేలం

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 30 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినర్సింహవేణుగోపాలస్వామి దేవస్థానంలో బహిరంగ వేలంపాటను పర్యవేక్షణ అధికారి టివి.చలపతి, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణ్‌రావు, ఆలయ చైర్మన్ గండు సైదులు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, పూలు, పండ్లు అమ్ముకునే హక్కును గువ్వల ఆంజనేయులు రూ.16,500లు పాటతో దక్కించుకున్నారు. అదేవిధంగా స్వామివారి వస్త్రాలను సేకరించుకునే హక్కును కొత్త ప్రవీణ్‌కుమార్ రూ.8,500లకు దక్కించుకున్నారు. కొబ్బరి చిప్పలు సేకరించుకునే హక్కును కీర్తి నర్సయ్య రూ.5,000లకు పాట పాడి దక్కించుకున్నారు. ఈ కారయ్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల సమీక్ష సమావేశానికి తరలిన నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 30 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మట్టపల్లిలో శనివారం జరిగిన నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశానికి హుజూర్‌నగర్ పట్టణం నుండి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మున్సిపాల్టీపరిధిలోని 4, 14, 17, 18, 19వ వార్డులనుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసుకొని సమా వేశానికి తరలి వెళ్లారు. సమావేశానికి వెళ్లిన వారిలో హుజూర్‌నగర్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు ఎస్‌కె.సైదా, వార్డు ఇంఛార్జ్‌లు బంటు సైదులు, జక్కుల మల్లయ్య, వల్లపుదాసు కృష్ణ, కోలపూడి యోహాన్, షేక్ రసూల్, బాబా, రఫీ, జక్కుల నవీన్, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, చిలకరాజు సైదులు, యశ్వంత్, దుగ్గి సైదులు, ప్రవీణ్, అబ్రహాం, లక్ష్మారెడ్డి, నాగరాజు, అశోక్, పద్మ, భద్రమ్మ తదితరులున్నారు.

# నేరేడుచర్లలో పోలీస్ కవాతు

నేరేడుచర్లటౌన్ మార్చి 30 ప్రభాతవార్త



నేరేడుచర్ల పట్టణ పరిధిలో శనివారం సాయంత్రం కేంద్ర బలగాలచే నేరేడుచర్ల పోలీసులు కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా నేరేడుచర్ల ఎస్ఐ రవీంద్రనాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన వీధులలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధానకూడలివద్ద ఎస్ఐ రవీంద్రనాయక్ మాట్లాడుతూ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహిస్తామన్నారు. శాంతియుత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఈ కార్య క్రమంలో ఏఎస్ఐ చారి తదితరులు పాల్గొన్నారు.

# రైతులలో ఆత్మస్థైర్యం నింపడానికి కేసీఆర్, నేను తుంగతుర్తి పర్యటన

*తిరుమలగిరి, మార్చి 30, ప్రభాతవార్త:-*

తుంగతుర్తి రైతుల గుండెలలో ఆత్మస్థైర్యాన్ని నింపడానికి నేడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటించనున్నారని తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి అన్నారు. నేడు తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో ర్యాలీ నిర్వహించి తుంగతుర్తి నియోజకవర్గంలోని రైతులకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు రాక ,నాణ్యమైన కరెంట్ అందక ఎండిపోయిన పంట పొలాల పరిశీలన కోసం తెలంగాణ జాతిపిత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తుంగతుర్తి నియోజవర్గంలోని అర్వపల్లి-తుంగతుర్తి రహదారి పక్కన వెలుగుపల్లి గ్రామ శివారులోని ఎండిన పంటలను పరిశీలించి, రైతుల సమస్యలను తెలుసుకుంటారు ఆయన చెప్పారు. కావున ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, తిరుమలగిరి బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్యులు రైతు సోదరులు ఆయా గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు వివిధ గ్రామాల అధ్యక్షుడు యువజన విభాగం నాయకులు, బిఆర్ఎస్వి మండల యువకులు మహిళలు,



విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ నరోత్తమ రెడ్డి కందుకూరు ప్రవీన్ నాని, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఏప్రిల్ 6న మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక

*తిరుమలగిరి, మార్చి 30, ప్రభాతవార్త:-*

తిరుమలగిరి మున్సిలప్ నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఏప్రిల్ 6వ తేదీన నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి శనివాసరం ఒప్రకటనలో తెలిపారు. చేతులెత్తే పద్ధతిలో ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 20న చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడంతో పదవులు కోల్పోయిన విషయం తెలిసింది. పదవులు ఎవరిని వరించినో. నూతనంగా ఏర్పడిన తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వేషన్ అయింది. మున్సిపాలిటీలోని 5,8,13వ వార్డుల నుంచి ఎస్సీ మహిళా అభ్యర్థులు గెలుపొందారు. దీంతో 5వ వార్డు అభ్యర్థి పోతరాజు రజనిరాజశేఖర్ చైర్పర్సన్‌గా ఎంపికయ్యారు. ఆమెపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడంతో పదవి కోల్పోయారు. ప్రస్తుతం 8వ వార్డు నుంచి శాగంటి అనసూయరాములు, 13వ వార్డు నుంచి పత్తెపురం సరితనాగార్జున చైర్పర్సన్ రేసులో ఉన్నారు. వీరిలో అనసూయరాములుకు అవకాశం ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వైస్ చైర్మన్ పదవి రేసులో 1వ వార్డు అభ్యర్థి భాస్కర్ 11వ వార్డు అభ్యర్థి వై.నరేష్, 4వ వార్డు అభ్యర్థి బత్తుల శ్రీవివాస్లు ఉన్నారు.

ఏప్రిల్ 6న చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక...

ఏప్రిల్ 6న మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక కార్యక్రమము నిర్వహించుట ఉంటుందని మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుమలగిరి మున్సిపల్ నూతన చైర్పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించుటకు కావున ఏప్రిల్ 6వ తేదీన గౌరవ రెవిన్యూ మండల డివిజన్ అదికారి సూర్యాపేట అధ్యక్షతను ఎన్నిక నిర్వహించబునని గౌరవ కౌన్సిల్ సభ్యుల అందరికి ఫారం -111 ద్వారా సకాలములో ఇట్టి ఎన్నిక కార్యక్రమమునకు హాజరు కాగలరని నోటీసులు అందజేయడం జరిగినది, ఇట్టి ఎన్నిక చేతులెత్తే పద్ధతి ద్వారా నిర్వహించనున్నారు. జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి సభ్యులందరూ సకాలంఓ హాజరు కావాలని ఆయన సూచించారు.

# నేడు అమనగల్లుకు బీఆర్ఎస్ నేత కేసీఆర్ రాక

### -ఎండిన పంటపొలాల పరిశీలన
### -కేసీఆర్ రోడ్ షోను, ప్రాంతాలను పరిశీలించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

*వేములపల్లి ప్రభాతవార్త:*

మండలంలోని ఆమనగల్లు గ్రామానికి ఆదివారం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ రానున్నారు. ఈ సందర్భంగా ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకోనున్నారు. ఆమనగల్లుకు బీఆర్ఎస్ నేత కేసీఆర్ రానున్న నేపథ్యంలో శనివారం మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి రోడ్ షో ప్రాంతాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం కార్యకర్తలతో కొద్దిసేపు ముచ్చటించగా కార్యకర్తలు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, బీఆర్ఎసన జిల్లా నాయకులు



పేరాల కృపాకర్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు కోల పాపయ్య, ఎంపీటీసీ మేక లలిత రవి, మాజీ దేవాలయ చైర్మన్ మేకల వెంకన్న, నాయకులు వల్లంపట్ల వెంకన్న, పిట్టల సైదులు, పెరమాండ్ల నాగయ్య, రాయి చిరంజీవి, వల్లంపట్ల భరత్‌కుమార్, గడ్డం అశోక్, మేక యాకోబు, ఇట్టమల్ల వెంకన్న, రాయి సత్యనారాయణ, నానబాల గోపి తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్‌నాయుడుకు నివాళులు అర్పించిన బీజేపీ నేతలు

*మోత్కూర్ ప్రభాతవార్త:*

రాష్ట్ర బీజేపీ నాయకురాలు దేవినేని నిర్మల భర్త రిటైర్డ్ ఎమ్మార్వో దేవినేని నరేందర్ నాయుడు పార్థివదేహాన్ని మోత్కూర్‌లో జిల్లా బీజేపీ నేతలు సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. సంతాపం తెలియజేసిన వారిలో జిల్లా బీజేపీ అధ్యక్షులు పాశం భాస్కర్, బీజేపీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, బొట్టు అబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

*మోత్కూర్ ప్రభాతవార్త:*

ఎండలు తీవ్రం అవుత న్నం దున, గ్రామాల్లో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూరులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ..



ఇప్పటికే గ్రామాలలో త్రాగు నీటి సమస్య నెలకొందని, బావులల్లో, బోర్లలో భూగర్భ జలాలు, అడుగంటి, నీటి ఎద్దడి ఏర్పడిందని అన్నారు. వేసవి తీవ్రరూపం దాల్చకముందే నివారణ చర్యల్లో భాగంగా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరారు.




తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## ఘనంగా సీతారామచంద్ర స్వామి పుష్పయాగం

*నాగారం, మార్చి 30, ప్రభాతవార్త:-*



మండల పరిధిలోని ఫణిగిరి శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో బాగంగా శుక్రవారం రాత్రి పుష్పయాగం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యే పూజలు నిర్వహించి డప్పు వాయిద్యాలతో పుష్ప యాగంను అంగరంగ వైభంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మాదాయ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్ (నర్సింహారావు) వైస్ చైర్మన్ కల్లెట్ల పల్లి సోమయ్య, నాతి వీరమల్లు ఆచార్యులు, కురేశం సంతోష్ కుమార్, తదితర భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇండియా నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడిగా పానుగంటి గణేష్

*తిరుమలగిరి, మార్చి 30, ప్రభాతవార్త:-*



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన పానుగంటి గణేష్‌ను ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షునిగా నియ మి ంచారు. ఈ ఎన్నిక సూం జిల్లా అధ్యక్షుడు ఆ రుట్ట బాలకృష్ణ ఏకగ్రీ వంగా నియమించారు. పాన ుగంటి గణేష్ మా ట్లాడుతూ నా ఎన్నికకు సహ కరించిన జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర నాయకులు జాతీయ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. రేపు జరగబోయే ఎంపీ ఎలక్షన్లో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ దాస్ రాజు తిట్లకుంట పరమేష్ కందుకూరి వీరస్వామి ఎర్ర నరేష్, కొమ్ము ప్రవీణ్ హత్యపురం నరేస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన మహాదానం

*పెద్దవూర, మార్చి 30 ప్రభాతవార్త:*

అన్నదానం మహాదానం అనే ఉద్దేశ్యంతో నాగార్జునసాగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి శ్రీమతి కంకణాల నివేదితరెడ్డి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం చింతపల్లితండా గ్రామానికి చెందిన జటావత్ అమాలి మరణించడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న నివేదితరెడ్డి ఎస్ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా అక్కడికి వచ్చిన వారికి భోజనం పంపించారు.



## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన 10 పరీక్షలు

ప్రభాతవార్త, సూర్యాపేట :

సూర్యాపేట జిల్లాలో ఈ నెల 18న ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిసాయి. ఏప్రిల్ 1న వృత్తివిద్యా కోర్సులకు సంబంధించిన పరీక్ష ఉంది. సాంఘిక శాస్త్రం పరీక్షకు జిల్లాలోని 67 పరీక్ష కేంద్రాల్లో 11,946 మంది విద్యార్థులకు గాను 11,905 మంది విద్యార్థులు హాజరుకాగా .. 41 మంది గైర్హాజరు అయినట్లు జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ తెలిపారు. ఒక్కసారి ఫెయిల్ అయిన విద్యార్థులు ఇద్దరు పరీక్షలకు హాజరైనట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలను జిల్లా స్థాయి పరిశీలకులు సీ.హెచ్.రమణకుమార్ తనిఖీ చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ సూర్యాపేట మండలంలోని 4 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ 33 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 7 పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. పకడ్బందీగా ప్రశాంతంగా పరీక్షలను నిర్వహించారు. జిల్లా స్థాయి అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లు పరీక్షలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకున్నారు.

## చేనేత శాఖ మంత్రిని కలిసిన జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు గాడిపెల్లి శ్రవణ్‌కుమార్

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం తాజా మాజీ సర్పంచ్ పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాడిపెల్లి శ్రవణ్‌కుమార్ శుక్రవారం హైదరాబాదులో చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని వారి నివాసం వద్ద కలిసి చేనేత శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనికి చేనేత పవర్ లూమ్స్ కార్మికుల చేనేత, పవర్ లూమ్స్ పథకాల గురించి వినతి పత్రం ఇచ్చి వివరించారు. గత ఐదు నెలలుగా చేనేత మిత్ర పథకం చేనేత కార్మికులకు డబ్బులు పడలేదని, గత నాలుగు ఎలల నుండి త్రిఫ్ట్ పథకం కింద లబ్ధిదారులు వారి వాటాను వారి ఖాతాలో జమ చేసినప్పటికీ ప్రభుత్వం వాటా డబ్బులు నేటి వరకు వారి ఖాతాలలో జమ చేయలేదని, చేనేత ఇన్సూరెన్స్ పథకం వచ్చే ఆగస్టుతో ముగుస్తుందని, కనుక ఇన్సూరెన్స్ ప్రీమియం డబ్బులు విడుదల చేయాలని కోరారు. చేనేత కుటీర పరిశ్రమ పవర్లూమ్ వారికి ఉచిత కరెంటు ఇవ్వాలని, చేనేత, మరమగాల వారికి వారి పనికి అనుగుణంగా ఇల్లు నిర్మించుకోవడానికి రూ.10లక్షలు పూర్తి సబ్సిడీగా ఇవ్వాలని, తమిళనాడు మాదిరిగా కొత్త పవర్ రూంలో అనుబంధ పరికరాలు కొనుగోలు చేసిన వారికి 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని కోరారు. బతుకమ్మ చీరలు మంచి నాణ్యత గలవి మరమగ్గాల వారితో తయారు చేయించి వారికి ఉపాధి కల్పించాలని కోరారు. అన్ని ప్రభుత్వ శాఖల వారు చేనేత, మరమగ్గాలపై తయారు చేసిన వస్త్రాలను వినియోగించాలని, జీవో విడుదల చేసి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రిని కలిసిన వారిలో యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశం, తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్, జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శి బింగి వైకుంఠం, జిల్లా పద్మశాలి సంఘం కోశాధికారి శ్రీరామ్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఎస్ఎస్‌సి పరీక్షలు

-రాజాపేటలో మండలంలో నూరు శాతం విద్యార్థుల హాజరు

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలంలోని మూడు పరీక్షా కేంద్రాలలో కొనసాగిన ఎస్ఎస్సి పరీక్షలు శనివారం నాటికి విజయవంతంగా ముగిశాయి. ఈనెల 18వ తేదీన ప్రారంభమైన ఎస్ఎస్సి పరీక్షల్లో మండలంలోని మూడు పరీక్షా కేంద్రాలలో నూరు



శాతం విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ జంగిటి కృష్ణ తెలిపారు. మొత్తం 13 ప్రభుత్వ రెండు ప్రైవేటు పాఠశాలల్లో 370 విద్యార్థులు పరీక్షకు పూర్తి శాతం హాజరయ్యారు. రఘునాథపురం ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 77 మంది, రాజాపేట బాలుర పరీక్షా కేంద్రంలో 159 మంది, రాజాపేట బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 134 మంది హాజరైనట్లు ఆయన చెప్పారు. పరీక్షలు సజావుగా సాగినట్లు ఆయన వివరించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలి

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

ప్రభాతవార్త సూర్యాపేట:

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు, పోలింగ్ నాడు అత్యవసర సేవల విధులు నిర్వహించే అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పనపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ బీ.ఎస్.లతతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల



కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టలన బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, వీరి కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద తప్పనిసరిగా ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. మే 3 నుంచి మే 6 వరకు మొదటి దశ, మే 8న రెండవ దశ ఇంటి వద్ద పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని, ఇంటి వద్ద పోలింగ్‌కు వెళ్లే సమయంలో పోలింగ్ సిబ్బంది వీడియో గ్రాఫర్ తప్పనిసరిగా వెళ్తారని, రాజకీయ పార్టీలకు సైతం సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ మాట్లాడుతూ.. నోడల్ అధికారులు వారికి కేటాయించిన వివిధ అంశాలకు సంబంధించిన అన్ని పనులు నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ సతీష్‌కుమార్, ఆర్డీఓ కోదాడ సూర్యనారాయణ, జెడ్పీ సీఈఓ అప్పారావు, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డీఈఓ అశోక్, డిపిఓ శ్రీధర్ రెడ్డి, ఆర్‌టిఓ సురేసన రెడ్డి, డిఎస్ఓ మోహన్‌బాబు, డిసిఓ పద్మ, తహసీల్దార్లు, ఎన్నికల పర్యవేక్షకులు, శ్రీనివాస రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో గులాబీ జెండాను ఎగురవేస్తా

-బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్

భువనగిరి, ప్రభాతవార్త :

ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజాక్షేత్రంలోకి వెళ్తామని భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం అన్నారు. శనివారం ఆయన భువనగిరి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాలలోని సామాన్య కార్యకర్త నుంచి ముఖ్య నాయకుల వరకు కలుసుకుని సమన్వయంతో ముందుకు వెళ్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎవరెన్ని కుయుక్తులు చేసినా భువనగిరి పార్లమెంట్ స్థానంలో గులాబీ జెండా ఎగరవేస్తుందని అన్నారు. దాతలు, తండ్రుల నుంచి ర,చరాస్తులు ఆశించిన స్థాయిలో నాకు లభించాయని ప్రజలకే నా జీవితం అంకితమని, నాకు ఎటువంటి ఆస్తులు కూడబెట్టుకునే ఆలోచన లేదన్నారు. విద్యార్థి దశ నుంచి రాజకీయాలలో 1992లో ఆరంగ్రేటం చేశానని అన్నారు. మార్కెట్ చైర్మన్‌గా, డీసీసీ అధ్యక్షుడిగా 2014లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థిగా, 2018లో టిక్కెట్‌ను ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తనకు ఇవ్వకుండా అమ్ముకున్నాడని ఆయన ఆరోపించారు. 2018లో టీఆర్ఎస్‌లో చేరి పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా తుశుద్ధితో పనిచేశానని ఎమ్మెల్యే టిక్కెట్ పోటీ చేస్తానంటే పార్టీ అధినేత కేసీఆర్ ఎంపీగా పోటీ చేయమని అవకాశం కల్పించారని అన్నారు. బీజేపీ నుం పోటీ చేసే బూర నర్సయ్యగౌడ్ ఈ ప్రాంతానికి ఏమి చేశాడో ఆయనకే తెలుసునని, పార్టీలో కాషాయం అంగి తొడుక్కొని వస్తే కార్యకర్తలు అండగా ఎలా ఉంటారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్ మాట్లాడుతూ .. వందరోజుల్లో పరిస్థితి ఏంటో, అబద్దాల మాటలు, అహంకార మాటలు, రుణమాఫీ బోనస్ ఫించన్‌లు మంజూరు వంటి కార్యక్రమాలకు వెళ్ళకుండా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని ప్రభుత్వ వైఖరిపై దుమ్మెత్తి పోశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన క్యామ మల్లేష్‌ను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడి వలే పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సునీతామహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డితో పాటు నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందాలని పూజలు

వలిగొండ ప్రభాతవార్త:

భువనగిరి ఎంపీగా శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని కోరుతూ మండలంలోని మత్స్యగిరి గుట్టలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతు సంఘం మాజీ అధ్యక్షులు బందారు నరసింహారెడ్డి, మత్స్యగిరి గుట్ట మాజీ ధర్మకర్త కసరబోయిన లింగయ్య యాదవులు మాట్లాడుతూ.. 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన శ్యామల కిరణ్ కుమార్ రెడ్డికి ఎంపీ టికెట్ రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. భారత దేశ సమగ్రత అభివృద్ధి పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. మన దేశంలో ఉన్న ప్రాజెక్టులన్ని కట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని, సమాచార హక్కు చట్టం, పనికి ఆహార పథకం తెచ్చింది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. కథ పది సంవత్సరాల నుండి బీజేపీ పాలనలో ప్రజలు విసిగిపోయారని నిరుద్యోగం పెరిగిందని, ఉన్న పరిశ్రమలు మూసివేయడం తప్ప కొత్త పరిశ్రమలు రాలేదని అన్నారు. మతాలను రెచ్చగొట్టి కోట్లు వేయించుకోవడం తప్ప అభివృద్ధి లేదని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను



తీసుకొచ్చి రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ముద్ర పడిందని అన్నారు. తెలంగాణలో బీజేపీ ఉనికి కోసం ప్రయత్నిస్తుంది అని, బీఆర్ఎస్ కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపోయి కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ ఎంపీగా కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అరూరు మాజీ సర్పంచ్ సమ్మయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మీసాల మత్స్యగిరి, పలేపాక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నీటి సమస్య లేకుండా చూడాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

మండలంలో నీటి సమస్య లేకుండా చూడాలని జెడ్పి సీఈవో ఎన్.శోభారాణి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో వేసవిలో నీటి ఎద్దడి రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఇట్టి విషయాలను ఎంపీడీవో పి.ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఏఈ సాయి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు రానున్న ఎన్నికలలో డిపాజిట్లు గల్లంతు





## – బిజెపికి తెలంగాణలో ఓట్లు అడిగే హక్కులేదు
## – పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**మఠంపల్లి మార్చి 30 ప్రభాతవార్త :** రానున్న నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు డిపాజిట్ గల్లంతు అవుతుందని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నల మాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మట్టపల్లి వద్ద జరిగిన నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ప్రచార సన్నాహక సమావేశం జరిగింది. ముందుగా ఏఐసిసి ఇంఛార్జ్, మంత్రులు హెలిపాడ్ ద్వారా మట్టపల్లికి చేరుకొని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినర్సింహాస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సన్నాహక సమావేశం వద్దకు చేరుకున్నారు. పలువురు కాంగ్రెస్ నాయకులు ఏఐసిసి ఇంఛార్జ్, మంత్రులను శాలువాల తో, గజమాలలతో ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఉత్తమ:కుమార్‌రెడ్డి మాట్లడుతూ తన జీవితం ఉన్నంత కాలం కార్యకర్తలకు అండగా ఉంటానని, పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో రైల్వే, స్టీల్ ప్లాంట్, గిరిజన యూనివర్సిటీలను ఇచ్చేందుకు విభజన చట్టంలో ఉన్నప్పటికీ బిజెపి పదేళ్ల పాలనలో అమలు చేయలేదన్నారు. ఐటిఐఆర్ హైద్రాబాద్‌కు రావలసి ఉండగా మోడీ రాకుండా చేశారని అందుకే తెలంగాణలో బిజెపికి ఓట్లు అడిగే హక్కులేదన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని నమ్మబలికాడని, ప్రస్తుతం సగానికి పైగా రైతుల ఆదాయం పడిపోయిందన్నారు. 2 కోట్ల ఉద్యోగాలు, పేదల ఖాతాలలో రూ.15 లక్షలు జమ చేస్తానని, ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తానని చెప్పి ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో బిఆర్ఎస్ మనుగడ కోల్పోతుందన్నారు. ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్ధి రఘువీర్‌రెడ్డి దేశంలోనే అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలుస్తాడని అన్నారు. ఐదేళ్లలో జిల్లాలో చరిత్రలో జరగని అభివృద్ధి చేసి చూపిస్తామని, ప్రాజెక్టలను పూర్తి చేస్తామని అనా న్నరు.

### కరువు యాత్ర చేస్తానంటున్న కెసిఆర్ సిగ్గుపడాలి...

– రావి నారాయణరెడ్డి మెజార్టీ దాటుతుంది – మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలై కెసిఆర్ ప్రజల్లోకి రాలేక కరువు యాత్ర పేరుతో రావాలనుకోవడం సిగ్గుచేటని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ ఎంపి ఎన్నికలలో స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో దేశంలో రావి నారాయణరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచాడని, ఆ మెజార్టీ ఈ ఎన్నికల్లో దా టనుందన్నారు. బిఆర్ఎస్, బిజెపి అభ్యర్ధుల పేర్లు ఉచ్చరించేందుకు పనికిరావన్నారు. పని చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. హుజూర్‌నగర్, నల్లగొండ అసెంబ్లీ నియోజక వర్గాలలో ఎక్కువ ఓట్లు ఎవరు తెస్తారో అని తనకు, ఉత్తమ్‌కు మధ్య పోటీలా పనిచేస్తామన్నారు. శ్రీశైలంను జగన్‌కు తాకట్టు పెట్టి కెసిఆర్ దొంగ నాటకాలు ఆడుతున్నారని, ఈ ఎని న్నకల అనంతరం బిఆర్ఎస్ కనుమరుగవుతుందన్నారు. నల్లగొండ పార్లమెంట్ అభ్యర్ధి రఘువీర్‌రెడ్డిని 8లక్షల మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.

# 2కె రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



## కలెక్టర్ హనుమంత్ కొండిబ జిండగే

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** ఓటరు చైతన్యంపై ఏప్రిల్ 2వ తేదీన నిర్వహించే 2 కే రన్ కార్యక్రమంలో ప్రజలు, యువత పాల్గొని విజయవంతం చేయాలని, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే విజ్ఞప్తి చేశారు. శనివారం కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ నోడల్ అధికారులతో ఆయన సమావేశమై 2కే రన్ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని స్వీప్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఓటు ప్రాముఖ్యతను తెలియచెప్పేందుకు గాను ఏప్రిల్ 2వ తేదీన ఉదయం 6 గంటలకు భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ నుండి స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయము వరకు, తిరిగి జూనియర్ కాలేజీ వద్దకు 2కే రన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి కావలసిన అన్ని ఏర్పాట్లను సభా వేదిక, మంచినీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్వీప్ ప్రచార కార్యక్రమాలలో భాగంగా ఓటు హక్కుపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, ఓటు ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసేలా, అలాగే ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నైతిక ఓటింగ్ పట్ల చైతన్యవంతమైన కార్యక్రమాలు చేపట్టాలని, ఎన్నికల నిబంధనల అతిక్రమణ పట్ల సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయడం, సి విజిల్ యాప్ ద్వారా వంద నిముషాలలో తీసుకునే చర్యలపై వివరించాలని సూచించారు. స్వీప్ ప్రచారంలో భాగంగా ఏప్రిల్ 2న ఉదయం 6 గంటలకు నిర్వహించే 2కే రన్ లో ప్రజలు, యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సేవా కార్యకర్తలు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఏ.కృష్ణన్, నోడల్ అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# కాలుష్య నివారణలో లోపం



## – స్పందించని అధికార ఘనం
## – వాతావరణ కాలుష్య నివారణ జిల్లా అధికారి సురేష్‌బాబు

**నిడమనూరు, మార్చి 30, ప్రభాతవార్త :** కాలుష్యాన్ని నివారించడంలో అధికారులు చేస్తున్న నిర్లక్ష్యం ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది. వాతావరణ కాలుష్యం నానాటికి పెరుగుతూ ప్రజల ప్రాణాలను కాటేస్తుంది. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నిడమనూరు, హాలియా, త్రిపురారం మండలాల్లో ఉన్న పార్ బాయిల్డ్ మిల్లుల నుంచి వస్తున్న కాలుష్యంతో వాతావరణం కలుషితమై ప్రజలు అస్వస్తతకు గురవుతున్నారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించాలంటూ నిబంధనలు రాస్తున్న వాతావరణ కాలుష్యాన్ని నిబంధనలు తుంగలో తొక్కి వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఈ కారణంగా మిల్లుల నుంచి యధేచ్ఛగా బూడిద, వ్యర్థ రసాయనాలు విడుదల చేస్తుండడం మూలాన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. నిడమనూరు, త్రిపురారం, అనుముల మండలాల్లో ఈ వాతావరణ కాలుష్యం మరింత తీవ్ర స్థాయికి చేరింది. నిడమనూరు మండలంలోని ముకుందాపురం, శాఖాపురం, నర్సింహులగూడెం, త్రిపురారం మండలంలోని సత్యనారాయణపురం, అనుముల మండలంలోని హాలియా, తదితర ప్రాంతాల్లో మిల్లుల ద్వారా వాతావరణ కాలుష్యం జరిగి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని పలు స్వచ్ఛంద సంస్థలకు జిల్లా అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన సందర్భాలున్నాయి. ఫిర్యాదు చేసినప్పుడు మాత్రమే అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని ప్రజలు అరోపిస్తున్నారు. విచ్చలవిడిగా వస్తున్న మిల్లుల వ్యర్థాల మూలంగా ప్రజల విషజ్వరాల బారిన పడుతున్నారు. రైస్ మిల్లుల ద్వారా వస్తున్న వ్యర్థాలతో నీరు కలుషితమై నిడమనూరు, త్రిపురారం, అనుముల మండలాల్లో ఈ మధ్య విషజ్వరాలు తీవ్రమై ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అందు వలన జిల్లా కాలుష్య నివారణ అధికారులు నిబంధనలు పాటించని మిల్లులపై దాడులు నిర్వహించి వాతావరణ, నీటి కాలుష్యం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై సురేష్‌బాబుతో మాట్లాడగా సరైన సమాధానం చెరవాణిలో చెప్పలేదు.





# ఓటరు చైతన్య కార్యక్రమాలను విస్తృతం చేయాలి

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హరిచందన



**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:** ఓటర్ ఓటరు చైతన్య కార్యక్రమాలను విస్తృతం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయాంలోని వీడియో కాన్ఫరన్స్ హాలులో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమాల కోర్ కమిటీ (స్వీప్) సమావేశంలో మాట్లాడుతూ ఓటర్ల చైతన్యంలో భాగంగా ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవడం, ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చూడటం, ఓటు ప్రాదాన్యతను ఇంకా బాగా తెలిసి వచ్చేలా వివిద రకాల కార్యక్రమాలను చేపట్టాలని ఆమె సూచించారు. ముఖ్యంగా కవితలు రంగోలి చర్చల వంటి వాటిని నిర్వహించాలని, అంతేకాక ఓటరు చైతన్యంపై ఫోటో ప్రదర్శన, పెయింటింగ్ పోటీలను నిర్వహించి విజేతలకు ప్రోత్సాహం అందించాలని అన్నారు. ప్రత్యేకించి గత ఎన్నికలలో తక్కువ శాతం ఓట్లు పోలైన పోలింగ్ కేంద్రాలపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించి ఈ విడత ఎక్కువ మొత్తంలో పోలింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ విషయంలో సంబందిత ఏఆర్వోలు ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచందర్ రెవెన్యూ కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, స్వీప్ నోడల్ అధికారి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరన్ రెడ్డి, పిఐబి ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ కోటేశ్వరరావు సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఆర్డీవోలు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన



-ఎండిన పంట పొలాలను పరిశీలించనున్న మాజీ సీఎం, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**నల్లగొండ అర్బన్, మార్చి 30, ప్రభాతవార్త:** ఈ నెల 31వ తేదీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భువనగిరి మీదుగా జనగామలోని దేవరుప్పులలో ఎండిన పంటలను పరిశీలిస్తారని ఈ తర్వాత సూర్యపేట జిల్లాలోని అర్వపల్లి, తుంగతుర్తి మండలాల్లో ఎండిన పొలాలను పరిశీలిస్తారని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తెలిపారు. శనివారం నల్లగొండ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంపు కార్యలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ తర్వాత సూర్యపేట పట్టణంలోని జనగామ రోడ్లో పంటలను పరిశీలిస్తారని తెలిపారు. అక్కడి నుండి హాలియ మిర్యాలగూడ రోడ్ పక్కన ఉన్న సాగర్ ఆయకట్టులో ఎండిన పొలాలను పరిశీలించి హైదరాబాద్ వెళ్తారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలనపై సోయి లేదని ఇప్పటి వరకు వ్యవసాయంపై సమీక్ష లేదని విమర్శించారు. ఇలాంటి విపత్కర పరిస్థిలల్లో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే భూమి ఆకాశం ఒక్కటి చేసైనా సరే అన్నదాతలకు నీళ్ళు అందించే వారమని, కానీ ఇవ్వాళ్ళ దరిద్రమైన ప్రభుత్వం ఉన్నదని విమర్శించారు. రాష్ట్రంలో నీళ్ళు అందక లక్షల ఎకరలు ఎండిపోయాయని రైతులు మొర పెట్టుకున్నా ప్రభుత్వంలో కదలిక లేదన్నారు. నీళ్ళు ఇచ్చే అవకాశం వున్నా ఇవ్వలేదని ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అన్నదాతలు ఆగం అయ్యారిన అన్నారు. కేసీఆర్ పై కోపంతో రైతులను బలి పెట్టారు కాంగ్రెస్ వాళ్ళు సాగర్లో డెడ్ స్టోరేజ్ నీళ్ల వున్నా అప్పుడు నీళ్ళు అందించామని గుర్తు చేశారు. విలేకరుల సమావేశంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, భాస్కర రావు, టీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయాల వల్లనే పంటలు ఎండిపోయాయి




రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజేపి గెలవడం ఖాయం
బిజేపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

**నల్లగొండ అర్బన్, మార్చి 30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అనాలోచిలవల్లేనే నేడు పంటలు ఎండిపోయాయిన బిజేపి నల్లగొండ పార్లమెట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాల పంటలు ఎండిపోతున్నప్పటికీ, జిల్లాకు చెందిన మంత్రులు కనీసం రివ్యూ సమావేశాలు నిర్వహించకుండా కనీసం నష్ట పరిహారం ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అబద్దపు హామీలతో గెలిచిన కాంగ్రెస్ రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మళ్ళీ అబద్ధాలతో వస్తుందని దీన్ని ప్రజలు గమనించి తగు గుణపాఠం చెప్పాలని కోరారు.న మాట మీద ఉండే మోడీ వైపు దేశమంతా చూస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రాన కార్యదర్శి, కాసం వెంకటేశ్వర్లు, చింతల రామచంద్రం మాట్లాడుతూ...బిజేపిని నిలువరించాలని బీఆర్ఎస్,కాంగ్రెస్ ఎన్నో ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. బిజేపిని నిలువరించే శక్తి ఏ పార్టీలకు లేదన్నారు. జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తమతో 8 మంది బిజేపి నేతలు టచ్లో ఉన్నారని చెప్పడం విడ్డూరకరంగా ఉందన్నారు. అదేవిధంగా వచ్చే నెలలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీ జిల్లా కేంద్రానికి రానున్నట్లు పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బండారు ప్రసాదు గోలి మదుసూదన్ రెడ్డి, వీరల్లి చంద్రశేఖర్, బొబ్బల భాగ్యరెడ్డి పోతెపాక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బూతుకు 370 ఓట్లు పడేలా కార్యకర్తలు కృషి చేయాలి



-కార్యకర్తల సమావేశంలో శానంపూడి సైదిరెడ్డి

**నల్లగొండ అర్బన్, మార్చి 30, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బూతు లెవెల్లో కార్యకర్తలు గట్టిగా పని చేస్తే బిజేపి విజయం ఖాయమని పార్లమెంటు అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యలయంలో ఆయన కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ ప్రతి బూతుకు 375 ఓట్లు పడేలా కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్కు ఉన్న అహంకారాన్ని ఓడించాలని ఓడించాలనే తప్ప కాంగ్రెస్ పై ప్రేమతో ఓటు వేయలేదని అన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అనానరు ఈ అబద్ధపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలు బిజేపికు ఓటు వేయ్యాలని ప్రజల ఇళ్ళలోకి వెళ్ళి కదిలిస్తే బిజేపికి మాత్రమే ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. గత పది ఏళ్ళుగా ఎటువంటి స్కామ్ లేకుండాఇ నరేంద్ర మోడీ 24 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అద్యక్షుడు నాగమశివరెడ్డి రాష్ట్ర నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి బండారు ప్రసాద్ సాంబయ్య వీరెల్లి చంద్రశేఖర్ బొబ్బ భాగ్యరెడ్డి వివిధ మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# నల్లగొండ ఏ ముఖం పెట్టుకొని వస్తావు కేసీఆర్

## తుంగతుర్తి ఎమ్మెల్యే సామేలు



**తిరుమలగిరి, మార్చి 30, ప్రభాతవార్త:** నల్లగొండ జిలనఆలకు ఏముఖం పెట్టుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తాడిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో విలేకరలు సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడిగడ్డ ప్రాజెక్టు కృంగిపోవడంతో అందులో ఉన్న నీటిని కిందికి వదలడం వల్ల ఈ యాసంగి పంటకు నీరు సక్రమంగా అందలేకపోయిందని దానికి కారణం మీరు కాదని చెప్పారు. నల్లగొండ కాదు తుంగతుర్తి నియోజకవర్గంలోని బిక్కేర్ వాగులకు రావాలని వాగులోని ఇసుకను మీ ఎమ్మెల్యే తొడేయడంతో భూగర్భజలాలు అడుగంటి పోయాయని దానికి మీరు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత జైలుకు ఎందుకు పోయిందో ప్రజలకు తెలియజేయాలన్ని అన్నారు. విద్యుత్ శాఖ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మూడెకరాల ఉన్న వ్యక్తి 300 ఎకరాలు ఎలా సంపాదించారో చెప్పాలని అన్నారు. ఉద్యమ కారులు మీ పార్టీని వదిలి ఎందుకు వెళ్తున్నారంటే మీ అహంకారానికి నిదర్శనం అన్నారు. తెలంగాణ ఉద్యమానికి కేటీఆర్కు ఎలాంటి సంబంధం లేదని కానీ ఉద్యమం పేరు చెప్పుకొని కోట్లు దండుకున్నారని దానికి మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అద్యఒఉలు వై. నరేష్, పేరాల వీరేష్, పాలకుర్తి రాజయ్య, కందుకూరి అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టులు వద్ద పకడ్బందీ తనిఖీలు



జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఐపిఎస్

**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నుండి జిల్లా వ్యాప్తంగా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఓటర్లను ప్రభావితం చేసే అక్రమ నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణా జరగకుండా 24/7 పకడ్బందీగా విదులు నిర్వర్తిస్తు నిఘా పెడుతున్నామని తెలిపారు. తనిఖీల సమయంలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా వీడియో చిత్రీకరణ ద్వారా నగదు మద్యం సీజ్ చేస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా తనిఖీల్లో బాగంగా 7 కోట్ల 19 లక్షల 79 వలే 971 రూపాలయ విలువ గల నగదు, మద్యం, ఇతర వస్తువులు స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకు సంబందించిన ఎమైనా ఫిర్యాదులను సి-విజిల్ 1950 నెంబర్కు తెలియజేయాలని, సి-విజిల్ యాప్ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముందస్తు అనుమతి లేకుండా సమావేశాలు ర్యాలీలు నిర్వహించకూడదని, సువిధ యాప్ ద్వారా మంఉదస్తుగానే వీటన్నిటీకి అనుమతులు తీసుకోవాలని తెలియజేశారు. ఎన్నికల సమయంలో ఎవరైనా 50 వేలకు మించి నగదును తీసుకు వెళ్ళవలిస వస్తే ఖచ్చితమైన ఆధారాలను వెంట ఉంచుకుని తీసుకువెళ్ళారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా స్వాధీనం చేసుకున్న నగదును జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఫిర్యాదుల కమిటీ ద్వారా విడుదల చేయడం జరుగుతుందని, సరైన సాక్ష్యాలు చూపించిన తర్వాత విడుదతల చేస్తారని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నిల సందర్భంగా సీసీటివి కెమెరాలు పెంచడం జరిగిందని, ఎవరు ఎవరిని మోసం చేయవద్దని ఒకవేళ అలాంటివి తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు శాంతిభద్రతలకు విఘూతం కలగకుండా గట్టి బందోబస్తు ప్రణాళికను రూపొందించడం జరిగిందని తెలిపారు.

